



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శుక్రవారం 10 అక్టోబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08





# అటకెక్కిన.. లోన్లు

- ప్రభుత్వం నుంచి విడుదల కానీ సబ్సిడీ
- మంజూరు ఉత్తర్వులు ఇచ్చారు.. గ్రౌండింగ్ మరిచారు
- జిల్లాలో 5,036 మంది లబ్ధిదారులు
- నెలల తరబడి ఎదురు చూపులు
- బ్యాంకులు.. కార్పొరేషన్ల కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అంటూ హడావుడి చేశారు. దరఖాస్తులు స్వీకరించారు. యూనిట్లను ప్రకటించారు. లబ్ధిదారుల ఎంపికను కూడా పూర్తి చేశారు. వారికి ప్రభుత్వం నుంచి రుణ మంజూరు ఉత్తర్వులు కూడా అందజేశారు. ఆతర్వాత ముఖం చాటేశారు. నెలల తరబడి రుణాలు అందజేయకుండా లబ్ధిదారులను నిరాశకు గురిచేస్తున్నారు. తొలుత ఎందుకు అంత హడావుడి చేశారో... తీరా మంజూరు ఉత్తర్వులు ఇచ్చి యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు విడుదల చేయకుండా ఎందుకు దాటవేస్తున్నారో అర్థం కాక లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు. అటు బ్యాంకులు, ఇటు కార్పొరేషన్స్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. 2లో



## స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి



- ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ప్రణాళికలు
- మహిళా భద్రత, గంజా నిర్మూలనకు, రోడ్డు భద్రతకు అత్యధిక ప్రాధాన్యత
- నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

కడప క్రైమ్ మేజర్ న్యూస్ :

కడప జిల్లాలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు వీలుగా ఇప్పటినుండే తగిన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు వీలుగా ట్రబుల్ మాంగర్లపై, ఎన్నికల నేరాలకు పాల్పడినవారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఈవ్ టీజింగ్, మహిళలు, చిన్నారులపై నేరాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఉక్కుపాదం మోపాలన్నారు. జిల్లాలో నేరాల నిరోధానికి అన్ని సబ్-డివిజన్‌లలో క్రైం పార్టీలను ఏర్పాటు చేయాలని డి.ఎస్.పి లకు సూచించారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ...వార్త 2వ పేజీలో

## లంచం అడిగిన డాక్టరుకు.. ఉద్వాసన




- సదరం సర్టిఫికెట్ జారీకి రూ.10 వేలు లంచం డిమాండ్
- ఏసీబీ విచారణ.. నిర్ధారణ
- వైద్యుడ్ని తొలగించాలని మంత్రి సత్యకుమార్ ఆదేశం

కడప బ్యూరో - మేజర్ న్యూస్: మానసిక వైకల్యంతో బాధపడుతున్న తన కుమార్తెకు సదరం సర్టిఫికెట్ జారీకి తండ్రి నుంచి లంచం డిమాండ్ చేసిన జీజీహెచ్ ప్రభుత్వ వైద్యుడ్ని తక్షణమే విధుల నుండి తొలగించాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. ..వార్త 2వ పేజీలో

## 15 నుండి వరి ధాన్యం కొనుగోళ్లు




- క్వింటాలుకు గ్రేడ్ ఏ - రకానికి రూ.2389 మద్దతు ధర
- తొలుత తొమ్మిది ఆర్ఎస్‌కెలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి
- ధాన్యం సేకరణకు ఏర్పాట్లు చేయండి
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్

జిల్లాలో తొలి ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు వరి ధాన్యం ..వార్త 2వ పేజీలో

## పాఠశాలను ఆకస్మిక తనఖీ చేసిన జి.సి.డి.ఓ



8లో

## చిన్నచౌకు స్టేషన్ పరిధిలో విస్తృతంగా తనిఖీలు

కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప నగరంలోని చిన్నచౌకు పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం సాయంత్రం సిఐ ఓబులేష్ ఆధ్వర్యంలో రాజరాజేశ్వర్ రెడ్డి ఎస్సై, సిబ్బందితో కలిసి పలు ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికుల నుండి వివరాలు అడిగి 2లో



## కూటమి విధానాలపై.. విస్తృత పోరాటం

- క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి
- గ్రామ స్థాయి కమిటీల నిర్మాణం ఎంతో కీలకం
- వైసీపీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం

2లో



# స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేసే వారిపై ఎం.వి యాక్ట్ మేరకు కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలిగేలా రోడ్లపై అడ్డంగా వాహనాలు నిలిపి ఉంచితే సీజ్ చేసి స్టేషన్ కు తరలించాలని, జరిమానా విధించాలని తెలిపారు. సోషల్ మీడియా లో మహిళలపై, బాలికలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత గడువులోగా, చట్ట పరిధిలో పరిష్కారం అయ్యేలా చూడాలని వారికి సూచించారు. ఫిర్యాదు దారుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, ఆలయాలు, మసీదులు, చర్చిలలో ఏ.పి పబ్లిక్ సేఫ్టీ మెజర్స్ యాక్ట్ మేరకు సిసిటివి కెమెరాలు అమర్చుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత కమిటీ సభ్యులతో మాట్లాడి త్వరితగతిన అమర్చుకునేలా చూడాలన్నారు. దీపావళి పండుగ నేపథ్యంలో బాణాసంచా దుకాణాలు, గోడౌన్‌లలో తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా నిల్వ చేసినా, విక్రయించినా వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రొద్దుటూరు రూరల్ పరిధిలో మర్డర్ కేసును త్వరితగతిన ఛేదించిన డి.ఎస్.పి పి.భావన ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు రూరల్ సి.ఐ ఎం.నాగభూషణ్, సిబ్బందిని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందచేశారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ ఎన్.సుధాకర్, కడప డిఎస్పీ ఎ.వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు డిఎస్పీ పి.భావన, పులివెందుల డిఎస్పీ బి.మురళి నాయక్, మైదుకూరు డిఎస్పీ రాజేంద్రప్రసాద్, జమ్మలమడుగు డిఎస్పీ వెంకటే శ్వర రావు, మహిళా పి.ఎస్ డిఎస్పీ ఈ.బాలస్వామి రెడ్డి, డి.టి.సి డిఎస్పీ అబ్దుల్ కరీం, జిల్లాలోని సి.ఐలు, ఎస్.ఐలు, ప్రత్యేక విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# 15 నుండి వరి ధాన్యం కొనుగోళ్లు

(మొదటి పేజీ తరువాయి)

కొనుగోలు కేంద్రాలు తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,వ్యవసాయ శాఖ అధికారులు, సివిల్ సప్లై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలో మే ,జూన్ మాసాలలో నాట్లు వేసిన వరి పంటలు కోతదశకు చేరిన నేపథ్యంలో రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేయనున్న దాదాపు 9 ఆర్ ఎస్ కె కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. తొలి ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్ "ఏ" రకానికి రూ.2389 లుగా, సాధారణ రకానికి రూ.2369 లుగా మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని అన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకవచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి కనీస మద్దతు ధరను పొందాలన్నారు.అలాగే రైతులు వరి ధాన్యంలో తగినంత తేమ శాతం ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు.

### తొమ్మిది కేంద్రాలు ఏర్పాటు...

ప్రస్తుతం వేంపల్లి-1, కమలాపురం-2, సిద్ధవటం-1,చెన్నూరు-2, ఖాజీపేట-1,నంది మండలం- 1,పెన్నా పేరూరు- 1లలో తొమ్మిది ఆర్ఎస్కే లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల అవసరాన్ని బట్టి మరిన్ని ఆర్ఎస్కే లలో కొనుగోలు కేంద్రాలను పెంచుతామని తెలిపారు. ఈనెల అక్టోబర్ 15 నుండి ప్రభుత్వం మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్,సివిల్ సప్లై డిఎం నాగసుధ, మండల వ్యవసాయ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# చిన్నచౌకు స్టేషన్ పరిధిలో విస్తృతంగా తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకున్నారు. అనుమానితులను విచారించి ఆరా తీశారు. అంబేద్కర్ సర్కిల్, వై.జంక్షన్, అప్సర సర్కిల్ తదితర ప్రాంతాల్లో వాహనాలను, బస్సులను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అక్కడే ఉన్న పార్సెల్ కేంద్రంలో అణువణువూ తనిఖీ నిర్వహించారు. పోలీసులు లాడ్జిలలో ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, బస చేసిన వ్యక్తులను విచారించి వారి వివరాల అడిగి తెలుసుకున్నారు. అక్కడ రిజిస్టర్ ను పరిశీలించారు. లాడ్జీలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్వాహకులు అనుమానితులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో చిన్నచౌకు సి.ఐ ఓబులేసు, ఎస్.ఐ లు రాజరాజేశ్వర రెడ్డి, రవి కుమార్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# అటకెక్కిన.. లోన్లు..

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

గత ప్రభుత్వంలో పూర్తిగా నిర్వీర్యమైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్లు కొత్త కళను సంతరించుకొంటున్నాయి. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వాటికి జవసత్వాలు నింపే ప్రయత్నం జరుగుతోంది. ప్రధానంగా బీసీ కార్పొరేషన్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. నిరుద్యోగ యువతతో పాటు మహిళలకు సబ్సిడీలు, బ్యాంకు రుణాలు అందించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఆ మేరకు జిల్లా యూనిటీగా రాష్ట్ర వ్యాప్తంగా కార్యాచరణను అధికారులు సిద్ధం చేసి బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించేందుకు అవసరమైన ప్రక్రియ అంతా పూర్తి చేసింది. యూనిట్ల గ్రౌండింగ్ విషయంలో మాత్రం మీనమేషాలు లెక్కిస్తోంది. దీంతో లబ్ధిదారులు తమకు ప్రభుత్వం ఇచ్చిన మంజూరు ఉత్తర్వులు చేతపట్టుకుని అటు బ్యాంకులు, ఇటు బీసీ కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ నెలల తరబడి తిరుగుతూనే ఉన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందజేసేందుకు ప్రభుత్వం ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించింది. బీసీ కార్పొరేషన్ తోపాటు కాపు, రెడ్డి, కమ్మ, బలిజ, బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ కార్పొరేషన్ల ద్వారా దరఖాస్తులను స్వీకరించింది. ప్రధానంగా బీసీ కార్పొరేషన్ నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసే నాలుగు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 1.30 లక్షల మందికి లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టింది. అందులో కడప జిల్లాకు సంబంధించి రూ.79.78 కోట్లతో 5,036 మందికి ఉపాధి కల్పించేందుకు ప్రణాళిక రూపొందించారు. స్వయం ఉపాధి కల్పనలో మహిళలకు పెద్దపీట వేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేకించి మహిళలకు వివిధ అంశాల్లో శిక్షణనిచ్చి ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా చేయూత అందించనుంది. మొత్తంగా రాయితీ రూపేణానే ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రూ.1.038 కోట్లు వెచ్చించనున్నట్లు తెలుస్తోంది. దీనికి అదనంగా బ్యాంకు రుణాలు, జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధి సంస్థ లబ్ధిదారుల వాటా కలిపితే రూ.1970 కోట్ల అవుతుందని బీసీ కార్పొరేషన్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే దీనికి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. ఈ కార్యాచరణ ప్రణాళికకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదించడంతో అధికారులు జిల్లాల వారీగా లబ్ధిదారుల ఎంపికను ప్రారంభించారు. బీసీ కులాల నుంచి రుణాలు పొందేందుకు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. దీనికి జిల్లా వ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. కార్పొరేషన్, మున్సిపాలిటీలు, మండలాల వారీగా లబ్ధిదారుల ఎంపిక పూర్తయింది. కానీ యూనిట్ల ఏర్పాటుకు అధికారులు ముఖంచాటేస్తున్నారు. బ్యాంకర్లు కూడా సహకరించడం లేదు. ఏ ఒక్కరికి రుణాలు మంజూరు చేయలేదు.

### సబ్సిడీపై 115 రకాల యూనిట్లు..

బీసీ కార్పొరేషన్తోపాటు మరో ఏడు కార్పొరేషన్ల పరిధిలోని లబ్ధిదారులకు ప్రభుత్వం సబ్సిడీపై 115 రకాల యూనిట్లను అందజేసేందుకు దరఖాస్తులను స్వీకరించి మంజూరు ఉత్తర్వులను అందజేసింది. అందులో ఆటోలు, ట్రాక్టర్లు, జనరిక్ మందుల దుకాణాలు, చేతివృత్తుల వారికి అవసరమైన యూనిట్లు ఉన్నాయి. వీటిలో కొన్నింటికి 45శాతం సబ్సిడీ, మరి కొన్నింటికి 50శాతం సబ్సిడినీ ప్రకటించారు. అత్యధికంగా రూ.10లక్షల యూనిట్ విలువతో జనరిక్ మందుల దుకాణాలు ఉన్నాయి.

### సబ్సిడీ విడుదల కాక నిలిచిపోయిన గ్రౌండింగ్

బీసీ కార్పొరేషన్ అధికారులు ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలు జిల్లాలోని అన్ని బ్యాంకులకు వెళ్లాయి. బ్యాంకుల్లో రుణ ఖాతాలు కూడా ప్రారంభమయ్యాయి. యూనిట్లను సరఫరా చేసే సంస్థల నుంచి లబ్ధిదారులు కొటేషన్లను కూడా తెచ్చుకున్నారు. వీటిని బ్యాంకుల వద్ద అందజేసేందుకు తిరుగుతుంటే బ్యాంకు అధికారులు ప్రభుత్వం నుంచి ఇంకా సబ్సిడీ నిధులు విడుదల కాలేదని చెబుతున్నారు. కార్పొరేషన్ నుంచి బ్యాంకులకు సబ్సిడీ నిధులు విడుదలైతే అప్పుడు గ్రౌండింగ్ చేస్తామంటూ లబ్ధిదారులను వెనక్కి పంపుతున్నారు. రుణ మంజూరు ఉత్తర్వులు అందుకున్న లబ్ధిదారులు ఐదు నెలల నుంచి యూనిట్ల గ్రౌండింగ్ కోసం బ్యాంకులు, బీసీ కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఎప్పుడు నిధులు విడుద లవుతాయో కూడా తాము చెప్పలేమంటూ ఆ కార్యాలయం నుంచి సమా ధానం ఎదురవుతోంది. దీంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లలోనూ ఇదే పరిస్థితి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సబ్సిడీ మొత్తాన్ని విడుదల చేస్తే రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు సహకరించే అవకాశం ఉంది. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

# లంచం అడిగిన డాక్టరుకు ఉద్వాసన

(మొదటి పేజీ తరువాయి)

వివరాలు ఇలాఉన్నాయి.. ఏప్రిల్ 2022లో జరిగిన ఈ సంఘటనలో మానసిక సమస్యలతో బాధపడుతున్న ఒక బాలికకు సదరం సర్టిఫికెట్ జారీ చేయడానికి వైయస్సార్ కడప జిల్లా ప్రభుత్వ సర్వజనాసుపత్రి (జిజిహెచ్)లో పిల్లల మానసిక వైద్య నిపుణుడిగా పనిచేస్తున్న ఒక డాక్టరు ఆ బాలిక తండ్రి నుంచి రూ.10,000 లంచాన్ని అడిగారు. అంత ఇచ్చుకోలేనని రూ.5,000 వరకు ఇవ్వగలనని తండ్రి ప్రాధేయపడ్డారు. వైద్యుడు అంగీకరించకపోవడంతో దిక్కుతోచని ఆ తండ్రి చివరిగా రూ.7,000 ఇచ్చేందుకు సిద్ధపడ్డాడు. ఆయినా రూ.10,000 ఇవ్వాల్సిందేనని, అది కూడా రెండ్రోజుల్లో ఏర్పాటు చేయాలని ఆ వైద్యుడు గడువు పెట్టాడు. విధిలేని పరిస్థితుల్లో ఆ తండ్రి జిల్లా కలెక్టర్ నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశాడు. ఈ విషయాన్ని పరిశీలించాలని అధికారులు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)ను కోరగా, వారు విచారణ చేపట్టారు. సాక్షుల వాగ్మూలాలు, లభించిన పత్రాలాధారంగా లంచం ఆరోపణ వాస్తవమేనని ఏప్రిల్ 2025లో ఎసిబి తన నివేదికలో స్పష్టం చేసింది. సదరు వైద్యుడు కాంట్రాక్ట్ సేవలందిస్తున్నందున అతనిపై తక్షణమే చర్యలు చేపట్టాలని సిఫారసు చేసింది. మానసిక సమస్యలతో సతమతమవుతున్న బాలిక దుస్థితిని గమనించకుండా తన స్వార్జన కోసం అడ్డదారులు తొక్కాలనుకున్న ఆ వైద్యుడి వైఖరిని తీవ్రంగా పరిగణించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ అతనికి తక్షణమే ఉద్వాసన పలకాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో కాంట్రాక్టు ఉద్యోగుల నియామాకాధికారి అయిన వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్‌కు ఈ ఘటనకు సంబంధించి విచారణ నివేదికను పంపి, ఆ లంచగొండి వైద్యుడ్ని సర్వీసు నుండి తొలగించేందుకు తగు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

# కూటమి విధానాలపై..విస్తృత పోరాటం

**కడప ప్రతినిధి-మేజర్‌న్యూస్:** గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకుంటూ కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ విస్తృత పోరాటాలు చేయాలని వైసీపీ జిల్లా నేతలు నిర్ణయించారు. గురువారం కడప నగరంలోని రామాంజనేయపురంలోని ఆ పార్టీ నూతన జిల్లా కార్యాలయంలో కడప జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్.అవినాష్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాషా, జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ పరిశీలకుడు కె. సురేష్ బాబు, ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, పి. రామసుబ్బారెడ్డి, డిసి గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే బద్వేల్ దాసరి సుధాకర్, మాజీ ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, వైయస్సార్ జిల్లా పరిశీలకులు కొండూరు అజయ్ రెడ్డి, మాజీ ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, మాజీ డిసిసి బ్యాంక్ చైర్మన్ తిరుపాల్ రెడ్డి, చల్లా మధు, సీఈసీ సభ్యులు మాసిమా బాబుతోపాటు పార్టీ పలువురి నాయకులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి కమిటీల నిర్మాణం, భవిష్యత్ రాజకీయ వ్యూహరచన, కార్యకర్తల పాత్ర, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజా విశ్వాసం కోల్పోయిందని తెలిపారు. నకిలీ మద్యంలో ఆ పార్టీ నేతల పాత్ర ఉన్నా కప్పిపుచ్చుకునేందుకే ప్రయత్నాలు చేస్తున్నారని, సరైన విచారణ చేపట్టకుండా కేసును తొక్కి పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా కూటమి నాయకులు ఇచ్చిన హామీలు కూడా అమలు కావడం లేదన్నారు.




అమలవుతున్న పథకాల్లో కూడా కోతలు పెట్టారని పేర్కొన్నారు. అనంతరం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవలసిన చర్యలపై నేతలు సమీక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ వైస్ చైర్మన్లు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు మరియు వైస్ చైర్మన్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## బోధనేతర కార్యక్రమాలను బహిష్కరించిన-ఉపాధ్యాయులు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వైఖరికి నిరసనగా బోధ నేతర కార్యక్రమాలను బహిష్కరించినట్లు మండల ఫ్యాప్టో నాయకులు రంగయ్య, ఓబులేసు, ప్రతాపరెడ్డిలు తెలిపారు. గురువారం మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితం చేస్తామన్న అధికారులు బోధన తప్ప అన్ని పనులు వారితో చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థులకు బోధన మాత్రమే చేస్తామని, బోధ నేతల కార్యక్రమాల అన్నింటినీ రేపటి నుంచి బహిష్కరిస్తున్నామని వారు తెలిపారు. ఉపాధ్యాయునికి స్వేచ్ఛ లేకుండా పనుల సంఖ్యల్లో విధించడం వలన చెప్పుకోలేని బాధలతో ఉపాధ్యాయులు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు రికార్డులు రిపోర్టుల పని తొలగిస్తే స్వేచ్ఛగా బోధన చేస్తారని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయ టెన్షనర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 12వ ఐఆర్సి కమిటీ ఏర్పాటు చేసి ఆర్థిక బకాయిలు నాలుగు పెండింగులు డిఏలు మంజూరు చేయాలని అన్నారు. పెన్షన్ సౌలభ్యాలు సకాలంలో మంజూరు చేయాలని లేక పోతే దీపావళి పండుగ తర్వాత ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి, మండల ఫ్యాప్టో నాయకులు షేక్షావల్లి, శివరామిరెడ్డి, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## వైట్ కోట్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**రిమ్స్ కడప, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వైద్య కళాశాల, కడపలో మేజర్ ఈవెంట్‌గా మేడికల్ విద్యార్థుల కోసం "వైట్ కోట్స్ సెరమనీ" ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులకు వైట్ కోట్ వేడుకను విశిష్టంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వైద్య వృత్తి పట్ల తాము కలిగిన నిబద్ధతను వెల్లడిస్తూ, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఈ విద్యను ఎంచుకున్నట్టు తెలిపారు. భవిష్యత్తులో సమాజానికి మేలు చేయాలన్న లక్ష్యంతో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం కళాశాల ప్రధానాచార్యులు డా. జమున, సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకులు డా. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. కార్యక్రమానికి వినాయకుడి పాటతో శుభారంభం చేశారు. విద్యార్థుల జీవితాల్లో ఇది ఒక ముఖ్యమైన మలుపుగా నిలుస్తుందని, వైద్యవృత్తిలో వారి ప్రయాణానికి ఇది బలమైన ప్రారంభం అవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఆచార్యులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన పార్నపల్లి విద్యార్థులు




**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని పార్నపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం పోరుమామిళ్లలో జరిగినటువంటి సాఫ్ట్ బాల్ ఎస్, (జి ఎఫ్ ఎఫ్,)అండర్ 19 సెలక్షన్స్ విభాగంలో పార్నపల్లి హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న నాగ చైతన్య ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎన్నిక కావడం జరిగినదని హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అర్జున్ రెడ్డి, మరియు పిడి విక్టర్ తెలిపారు.. ఈ నెలలో రైల్వే కోడూరు లో జరగబోవు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడలలో పాల్గొంటారని వారు తెలిపారు. వీరితోపాటు ఇదే పాఠశాల 9వ తరగతి చదువుతున్న ప్రేమ్, హరిహరన్ విద్యార్థులు సెప్టెంబర్ మాసంలో 16వ తేదీన కమలాపురం, మండలం పెద్ద చెప్పలి హైస్కూల్లో జరిగిన జిల్లాస్థాయి,(జి ఎఫ్ ఎఫ్) అండర్ 17 విభాగం బీచ్ వాలీబాల్ టోర్నమెంట్లో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ కు ఎంపిక కావడం జరిగినది.. వీరు కూడా ఇదే నెలలో బాపట్లలో జరగబోవు రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ క్రీడలలో పాల్గొంటారని వారు తెలిపారు. వీరి ఎంపిక పట్ల హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఎంపికైన క్రీడాకారులను పీడీ విక్టర్‌ను అభినందించారు.

## గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నుండి ప్రతి నెల 9వ తేదీన మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే గర్భవతులకు బాలింతలకు వైద్య పరీక్షలకు వచ్చే వారి ఆకలి కడుపుతో వెళ్లకూడదని దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు భోజన సదుపాయం అందజేస్తున్నట్లు మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు, ప్రభుత్వ వైద్యాధికారి సంపత్ కుమార్ మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు బ్రహ్మంగారి ఆలయం నుండి భోజన సదుపాయం ఏర్పాటు చేయడం మంచి సంతోష తగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మఠం సిబ్బంది శ్రీనివాసులు, ఇటుకల పవన్ గౌడ్, వెంకటేశ్వర్లు (మస్కా), ఏఎన్ ఎంలు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులకు షాపు యజమానులు సహకరించండి

### ఆర్డీవో చంద్రమోహన్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులకు షాప్ యజమానులు సహకరించాలని బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ తెలిపారు. గురువారం పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్టిసి బస్టాండ్ వరకు అధికారులు నిర్ణయించిన మేరకు షాపు యజమానులు రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి ఆర్ అండ్ బి అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

## లగని వీధి లైట్ కు మరమ్మత్తులు చేసిన సిబ్బంది

### సూర్య వార్తకు స్పందన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని గీతాశ్రామం వీధి, విజయ నగరం వీధికి మధ్యలో వున్న వాటర్ ప్లాంట్ వీధిలో వీధి లైట్ కి గురువారం ఎట్టకేలకు మరమత్తులు చేశారు. "వెలగని వీధి లైట్" పేరుతో ఆ వార్డు ప్రజల కథనం గురు వారం సూర్య దినపత్రికలో ప్రచురితమైన విషయం పాఠకు లకు విధితమే. ఈ నేపథ్యంలో వార్త ప్రచురితమైన కొన్ని గంటల్లోనే సంబంధిత సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకుని వీధి లైట్ కు మరమ్మత్తులు చేశారు. కాగా ఈ విషయమై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## సి.వి.ఎస్.సి. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపవరం పంచాయితీలో వున్న శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం రాస్ విహార్ రిహాబిలిటేషన్ అండ్ కేర్ సెంటర్ (మానసిక వికలాంగ పిల్లల సంరక్షణ కేంద్రం)లో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పిల్లలతో సరదా ఆటలు నిర్వహించి, రాయడానికి అవసరమైన కిట్లు మరియు స్టేషనరీ వస్తువులు పంపిణీ చేశారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి. ఇందిర వాలంటీర్లతో కలిసి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పిల్లలకు ఆత్మవిశ్వాసం, ఆనందం కలిగించారు. ఆమె మాట్లాడుతూ, మన సేవా కార్యక్రమాలు కేవలం సహాయం మాత్రమే కాక, ప్రేమ, సహానుభూతి, మరియు మానవత్వానికి ప్రతీకగా ఉండాలి. ప్రతి విద్యార్థి తనలో ఉన్న సామాజిక బాధ్యతను గుర్తించి, సమాజానికి మేలు చేసే దిశగా ముందుకు సాగాలని తెలిపారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్న భోజనం (మిడ్ డే మీల్) ను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వండించి, పిల్లలకు వడ్డించారు.

## జీఎస్టీ 2.0 - సూపర్ సేవింగ్స్ పై విద్యార్థుల ర్యాలీ




**పోరుమామిళ్ల,మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జీఎస్టీ 2.0 సూపర్ సేవింగ్స్ వారోత్సవాలలో భాగంగా బుధవారం పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్యూల్ డేవిడ్ రాజ్ అధ్యక్షతన "జీయస్టి 2.0, సూపర్ సేవింగ్స్" విద్యార్థులతో కలిసి కళాశాల నుండి ప్రధాన రహదారి వరకు ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారి వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు జీఎస్టీపై తాము స్వయంగా తయారు చేసి వేసిన పోస్టర్లతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కామర్స్ అధ్యాపకులు శ్రీమతి పర్వీన్, యంబడి ఈశ్వరయ్య, ప్రకాష్ రావు, రవిచంద్ర, నరసింహా రెడ్డి, సబిత , గురమ్మ, కళ్యాణ్ కుమార్, మల్లిఖార్జున, గిడియోన్ బాబు మరియు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


## YERRAGUNTLA MUNICIPALITY

(Tender notice)

**'e' Procurement Tender Notice No. 02/E1/2024-25(2nd Call ) to 03/E1/2024-25(2ndCall) and 33/SC SP/2025-26/E1 to 35/SC SP/2025-26/E Dt:09.10.2025.**

State Finance Commission Grant 2016-17 & 2017-18 and SC Sub Plan 2025-26.

Est.Cost (2 no.of works) : 19.00 Lakhs

Bid Document Downloading Start Time: 10.10.2025@ 11.30 AM.

Bid document downloading end date: 18.10.2025 @ 4.00 PM.

Last date / Time of receipt of Tender: 18.10.2025 @ 5.00 PM.

Est.Cost (3 no.of works) : 25.00 Lakhs

Bid Document Downloading Start Time: 10.10.2025@ 11.30 AM.

Bid document downloading end date: 27.10.2025 @ 4.00 PM.

Last date / Time of receipt of Tender: 27.10.2025 @ 5.00 PM.

Contact: Commissioner, Yerraguntla Municipality - 9000103129.
Further details can be seen @ 'e' Procurement market place @ https://tender.apeprocurement.gov.in
Assistant Engineer, Contact No.9966211685.
Deputy Executive Engineer, Contact No.7013335972.

**Commissioner,**
**Yerraguntla Municipality.**

# అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పై బగ్గుమన్న దేశం దళితులు

## అంబేద్కర్ కూడలిలో నిరసన

**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి చిత్తూరు జిల్లాలో నిప్పు పై కడప నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో దళితులు బగ్గుమన్నారు. టిడిపి రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి ఆదేశాల మేరకు, నగరంలోని కొత్త బస్టాండ్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద, గురువారం దళితులు నిరసన కార్యక్రమం నిర్వహించి వైసిపి వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనం శిలాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ సుపరిపాలనను జీర్ణించుకోలేని వైసిపి నాయకులు ప్రభుత్వాన్ని ప్రజల్లో అభాసుపాలు చేయాలని కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారని, ప్రభుత్వం ఉపేక్షించే పరిస్థితి లేదని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు. వైసిపి ప్రభుత్వం దళితుల ప్రాణాలను బలిగొందని, దళిత వ్యతిరేకి వైఎస్ జగన్ అని మండిపడ్డారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దోషిని ప్రభుత్వం సాంకేతిక పరంగా నిజాన్ని బయట పెట్టిందని చెప్పారు. గత ఎన్నికల్లో 11 సీట్లకే వైసీపీని ప్రజలు పరిమితం చేశారని, 2029 ఎన్నికల్లో జగన్ కు వచ్చిన సీట్లు కూడా దక్కే పరిస్థితి ఉండదన్నారు. శంకర్ మాట్లాడుతూ వైసిపి



పాలనలో దళితులను చంపితే జగన్ నోరు మెదపలేదని, డాక్టర్ సుధాకర్ను నడిరోడ్డుపై చిత్రహింసలు చేసి, ఆయన కుటుంబాన్ని రోడ్డుపాలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మలపాటి సుబ్బరాయుడు, జయ శేఖర్, ఆనందబాబు, బి, శ్రీధర్, రాఘవేంద్ర, మైనార్టీలు పాల్గొన్నారు.

## జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పైన అవగాహన ర్యాలీ




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం మైదుకూరు పట్టణంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మల్లేష్, మునిసిపల్ కమీషనర్ రంగస్వామి ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ పైన అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ రంగస్వామి మాట్లాడుతూ జివెస్టీ తగ్గింపు వలన జరిగే ప్రయోజనాలు, ప్రజారోగ్య పరిరక్షణ, అంటువ్యాధుల నియంత్రణ మరియు జీవనశైలిలో మార్పులపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ర్యాలీ ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్రారంభమై పట్టణంలోని నాలుగు రోడ్ల రాయల్ కూడలి వరకు సాగింది. ర్యాలీలో డిప్యూటీ డి ఎం హేచ్ వో డా”వి. మల్లేష్ మాట్లాడుతూ, ఆరోగ్య విభాగంలోని అన్ని రకాల వస్తువులపై జివెస్టీ తగ్గించడం జరిగిందని. ప్రాణంతక వ్యాధులకు అవసరం అయినా మందుల మీద జివెస్టీ పూర్తిగా తీసివేయడం జరిగిందని. ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటించడం, ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవడం తప్పనిసరని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్‌లు డా. డి. సుమధుర, డా. ఎస్. అయేషా, ప్రవేట్ హాస్పిటల్ యాజమానులు డా.బద్వేల్ సుబ్బారాయుడు, డా. లక్ష్మి పార్వతి, పర్మాసిస్ట్‌లు, ఆర్.ఎం.పి రాఘవ రెడ్డి మరియు పారామెడికల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిబ్బంది అందరూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏ.పీ. రవీంద్ర పాల్గొన్నారు.

## సూపర్ జి.ఎస్.టి, సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిన్నటి రోజున జరిగిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై జరిగిన అవగాహన కార్యక్రమంలో అడిషనల్ డి. ఎం. హెచ్. ఓ ((ఎయిడ్స్ అండ్ లెప్ర సీ టీ బీ.)) గౌరవ డాక్టర్ రవిబాబు పాల్గొన్నారు..ఈ సందర్భంగా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ఆయన తన అమూల్యమైన అభిప్రాయాలను ఈ కార్యక్రమంలో అధ్యక్షత వహించి పలువురు ప్రజలు విద్యార్థినీ విద్యార్థులతోపంచుకున్నారు.అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన ల్యాబ్స్, పలు రికార్డ్స్ లను తనిఖీ చేశారు..ఆయన వెంట సూపర్వైజర్స్ ఎల్లమ్మ, ఎం.సీ.కేశవరావు,సి.హెచ్. ఓ. లు ఆశాలు, ఏ.ఎన్ఎం లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారుఅలాగే ఈ కార్యక్రమానికి, జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ కే. ప్రసాదరావు పాఠశాల ఉపా ధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని సదస్సును జయప్రదం చేశారు...

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని శివాలపల్లి గ్రామంలో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ సీతారామ లక్ష్మణ స్వాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి వేద పండితులు ఆశీర్వాదలు అందించారు. నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే వెంట మండల టీడీపీ నాయకులు ఉన్నారు.



## “సూపర్ జి.ఎస్టి.టి సూపర్ సేవింగ్స్” కార్యక్రమం చింతకొమ్మదిన్నెలో విజయవంతంగా నిర్వహణ

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జి.ఎస్.టి. (సూపర్ జి.ఎస్.టి.టి సూపర్ సేవింగ్స్) తగ్గింపు నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రూపొందించిన అవగాహన కార్యక్రమం చింత కొమ్మదిన్నె ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డా. లక్ష్మీకర్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా అమ్మకపు పన్నుల కడప జిల్లా శాఖ డిప్యూటీ కమిషనర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ, మందులు, మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, వైద్య పరికరాలు, ప్రైవేట్ ఆసుపత్రుల సేవలపై పాక్షికంగా, ప్రాణాంతక మందులు మరియు ఆరోగ్య భీమా పాలసీలపై సంపూర్ణంగా జి.ఎస్.టి. తగ్గించబడిందని వివరించారు. ఆరోగ్య పర్యవేక్షకుడు జనార్దన్ మాట్లాడుతూ “2047 నాటికి ప్రతి ఒక్కరికి జీవిత భీమా” లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి పిలుపును గుర్తు చేస్తూ, ఆరోగ్య భీమా ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా జీవిత భీమా సంస్థ అభివృద్ధి అధికారి దీపక్ కుమార్, ఆక్సిస్ మాక్స్ ఇన్సూరెన్స్ సీనియర్ మేనేజర్ విజయ్ కుమార్, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ అధికారి జయకుమార్ కూడా వివిధ ఆరోగ్య భీమా పథకాలను ప్రజలకు వివరించారు.అతిథిగా హాజరైన హెూమియో వైద్య కళాశాల వైద్యాధికారి డా. కవిత మాట్లాడుతూ, ఆరోగ్య



భీమా అనేది ఆపద సమయంలో రక్షణ కలిగించే కీలకమైన అంశమని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య భీమా పొందాలని సూచించారు. ప్రజలకు సులభంగా ఆరోగ్యసేవలు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జి.ఎస్.టి తగ్గింపు నిర్ణయాన్ని పలువురు ప్రజలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, భీమా మిత్రులు తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

## వై వి యు బాధ్యతలు స్వీకరించ నున్న నూతన ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ....



**పెండ్లిమర్రి,, వై. వి. యు మేజర్‌న్యూస్ :** ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ యోగి వేమన విశ్వవిద్యాలయ నూతన ఉపకు లపతిగా బాధ్యతలు త్వరలో స్వీకరించ బోతున్నారని అధికారిక సమాచారం... యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎంబీఏ విభాగ సీనియర్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ ను వై వి యు వి సి గా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి జీవో ఎమ్ ఎస్ నెంబర్ 93 ను బుధవారం విడుదల చేసింది.సంవత్సరం మార్చి 17 నుంచి ఇప్పటివరకు విశ్వ విద్యాలయ ఇన్చార్జ్ వి,సి. ఆచార్య అల్లం శ్రీనివాసరావు కొనసాగటం అందరికీ తెలిసిందే.. తాజా నియామకం తో ఆచార్య అల్లం శ్రీనివాస్ రావు రిలీవ్ కానుండగా, నూతన వీ.సి. ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించనున్నారు..

## సుప్రీం కోర్ట్,ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడం దుర్మార్గపు చర్య

**సుప్రీంకోర్టు సీజే రామకృష్ణ గవాయి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..**

**కాంగ్రెస్, పిసిసి డెలిగేట్, వేలూరు,**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజే రామ కృష్ణ గవాయి పై బూటు తో అడ్వకేట్ కిషోర్ దాడి చేయడాని కి కాంగ్రెస్ పార్టీ, తరపున మేము తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్, పిసిసి డెలిగేట్, వేలూరు. శ్రీనివాసులు రెడ్డి,వైయస్సార్ కడప జిల్లా మాజీ కార్యదర్శి, బాలం.సుబ్బరాయుడు అన్నారు. భారత రాజ్యాంగంలో అత్యున్నతమైన సుప్రీం కోర్ట్,ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడం దుర్మార్గపు చర్య అని తెలిపారు. న్యాయపరంగా ప్రజాస్వామ్య పద్ధతిలో రాజ్యాంగ పరంగా తీర్పునిస్తున్న నేపథ్యంలో దాడి చేయడం వారి అవివేకానికి నిదర్శనమని ఇలాంటి సంఘ టనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకుల పై ఉన్నదని రాజ్యాంగంలో చాలా స్పష్టంగా ఉందని అన్నారు.సుప్రీం కోర్ట్, ప్రధాన న్యాయమూర్తి సీజే దాడికి ప్రయత్నం చేసిన వారి పై సమన్వయం పాటించడం సీజే రామకృష్ణ గవాయి,గొప్పతనం అని తెలిపారు.సుప్రీం కోర్ట్, ప్రధాన న్యాయమూర్తి సీజే రామకృష్ణ గవాయి, పై దాడి చేసిన వారిపై చర్యలను చేపట్టాలని వారు కోరారు.

## సాయినాధునికి ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీ పంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆల యంలో గురువారం ని పురస్క రించుకొని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయా స్తమాన స్వామి వారికి ఆలయ అర్చ కులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్య క్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగాఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లా డుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియ జేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు శివాలపల్లిలో శ్రీ సీతారామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని శివాలపల్లె గ్రామంలో దాతల విరాళాలు, తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో దాదాపు 50 లక్షల రూపాయలతో నిర్మించిన రామాలయ ప్రతిష్ట కార్యక్రమం రేపు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.వేద పండితులు ప్రశాంత్ శర్మ బృందంతో వేద మంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ గురువారం ప్రతిష్టా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఇందులో భాగంగా గురువారం ఉదయం గోపూజ,గణపతి పూజ,పుణ్యావచనం రక్షాబంధనం,పంచగవ్య ప్రాస నము,యాగశాల ప్రవేశము అఖండ దీపారాధన నవగ్రహ పూజ హెూమ కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే శుక్రవారం ప్రాతకాల పూజలు,వేద పారాయణం,హెూమాలు,ప్రతిష్ట దేవతామూర్తులకు మహా వ్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం అనంతరం గ్రామంలో విగ్రహ మూర్తుల గ్రామోత్సవం ఉంటుందన్నారు.శనివారం తెల్లవారుజామున ప్రాతకాల పూజలు,గణపతి పూజ,శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ సీతారామచంద్ర స్వామి వారి యంత్ర ప్రతిష్ట, విగ్రహా ప్రతిష్ట మహెూత్సవము అనంతరం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఆలయం వద్ద చలువ పందిర్లు వేసి నూతన రామలయాన్ని పలు రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.విగ్రహ ప్రతిష్టలో భాగంగా ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం అన్నదాన కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పై కార్యక్రమాలలో ప్రజలందరూ విధివిరిగా పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు కోరారు.

## ఎం.ఈ,ఓ. సుజాతకు వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయ బృందం



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) తీర్మానం మేరకు పాఠశాలల్లో బోధనేతర కార్యకలాపాలను, విద్యాశక్తి కార్యక్రమాలను 10 వ తేదీ నుండి బహిష్కరిస్తున్నట్లు గౌరవ మండల విద్యాశాఖాధికారి శ్రీమతి సుజాత గారికి వినతి పత్రం అందజేస్తున్న పెండ్లిమర్రి మండల శాఖ ఫ్యాప్టో ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీ బృందం

## తగ్గిన జిఎస్టి పై ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ




**చెన్నూరు మేజర్‌న్యూస్ :** చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం చెన్నూరులో జీఎస్టీ 2.0లో భాగంగా సూపర్ జీఎస్టీ,సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.జీఎస్టీ 2.0 రావడం వలన పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా జీఎస్టీలో తగ్గిన వైద్య పరికరాలు,మందులపై జిఎస్టి, టెస్ట్ స్ట్రిప్స్, సాధారణ మందులు,థర్మామీటర్లు మెడికల్ - ఆక్సిజన్,కళ్ళజోళ్ళు, లెన్సులు, ఆయుర్వేద హెూమియోపతి యునాని మందులపై తగ్గింపు మార్పుల గురించి వివరించారు.ర్యాలీలో సిహెచ్ఓ లక్ష్మీదేవి, హెల్త్ సూ పర్వైజర్ సుబ్బరామయ్య,రెబక,హెల్త్ ఎడ్యుకేషన్ లక్ష్మీదేవి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారుతున్న కార్మి కుల జీవితాల్లో వెలుగు లేదు

### -డిమాండ్స్ పరిష్కరించకపోతే 15 నుంచి సమ్మె తప్పదు -ఉద్యోగులకు కుటుంబ సభ్యులకు నగదు రహిత మెడికల్ కార్డు ఇవ్వాలి -ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. సుబ్బారెడ్డి

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** విద్యుత్ రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్స్ ను పరిష్కరించకపోతే ఈనెల 15వ తేదీ తర్వాత నిరవదిక సమ్మెకు సిద్ధం అని స్ట్రగుల్ కమిటీ జనరల్ సెక్రెటరీ వి. సుబ్బారెడ్డి యాజమాన్యాన్ని హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని డాక్టర్ ఎంవీఆర్ ఆర్టీపీపీ లో విద్యుత్ సంఘం కార్యాలయంలో కార్మికుల ఉద్యోగులతో ఉద్యమ కార్యచరణ గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యుత్ సంస్థలో సుమారు 27 వేల మంది కాంట్రాక్టు కార్మికులు చాలా తక్కువ వేతనాలతో పని చేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల జీవితాల్లో వెలుగులు లేవన్నారు. ఎన్నికల సమయాల్లో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన అనంతరం విద్యుత్ కార్మికులను విస్మరించడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో 16 వేల మంది విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేశారని గుర్తు చేశారు. కాంట్రాక్టు కార్మికులకు మాసాల పిఆర్సి బకాయలు నేటికీ చెల్లించలేదని అన్నారు. ఒక్కో కార్మికుడికి సుమారు లక్ష రూపాయల వరకు విద్యుత్ యాజమాన్యాలు ఎగ్గొట్టాయని అన్నారు. విద్యుత్ ఉద్యోగులకు 4 డి ఏ లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఉద్యోగులకు కుటుంబ



సభ్యులకు నగదు రహిత మెడికల్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీ విద్యుత్ రంగంలో కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందని సమస్యలు పరిష్కారం అవ్వాలంటే ఉద్యమాలే శరణ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగయ్య పుల్లారెడ్డి రాజు శివప్రసాద్ వెంకటరమణ లతోపాటు ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నాం

### ఎంఈఓకు మెమోరాండం సమర్పణ

**కలసపాడు మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్న బోధనేతర కార్యక్రమాలన్నింటినీ బహిష్కరిస్తున్నామని ఫ్యాప్టో రాష్ట్ర నాయకుడు పి రమణారెడ్డి తెలిపారు. ఉపాధ్యాయ, విద్యారంగ, ఆర్థికపరమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ,ఫ్యాప్టో చేపట్టిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా గురువారం కలసపాడు మండల ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఎంఈఓలు పి.ఎం.ప్రేమ సాగర్,ఎస్.మస్తాన్ వలి లకు బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు మెమోరాండంను అందజేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులను కేవలం బోధనకే వినియోగిస్తామని చెప్పిన ప్రభుత్వ పెద్దలు ఈరోజు అనేక రకాల పనికిమాలిన బోధనేతర కార్యక్రమాలు ఉపాధ్యాయులపై,విద్యార్థులపై రుద్దుతూ బోధనకు దూరం చేయడం సమంజసం కాదన్నారు. విద్యా శక్తి,రకరకాల యాప్ ల నిర్వహణ,ఆన్లైన్ నమోదులు, గూగుల్ షీట్స్ నింపడం,ఆన్లైన్ శిక్షణ తరగతులు,స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర,జీఎస్టీ పై అవగాహన సదస్సులు,వ్యాసరచన పోటీలు తదితర బోధ నేతల కార్యక్రమాలతో ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి పని భారం



పెరిగిందన్నారు. కావున ప్రభుత్వ విద్యారంగ శ్రేయస్సు,విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు,మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణ,పరీక్షా ప్రశ్నాపత్రాలు దిద్దడం తప్ప ఇకపై ఎలాంటి బోధనేతర కార్యక్రమాలను నిర్వహించబోమని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి విడనాడి ఉపాధ్యాయ సంఘాలను చర్చలకు ఆహ్వానించి,విద్యారంగ మరియు ఆర్థికపరమైనటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టకపోతే ఫ్యాప్టో ఆధ్వర్యంలో భారీ ఉద్యమం చేపట్టక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు శేఖర్ బాబు,బాల జోజి, సత్యనారాయణ,వెంకటరెడ్డి, కిరణ్ కుమార్,బాల ఓబయ్య, ప్రసాదరెడ్డి శివారెడ్డి,కమాల్, శ్రీనివాసులు, రమాదేవి, గుల్జరబేగం తదితరులు పాల్గొన్నారు.

# ఔషధాల మీద, పరీక్ష పరికరాల మీద ఖర్చు తగ్గుతుంది

### - సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై ర్యాలీ - ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి - ప్రభుత్వ వైద్యాధికారి సురేష్ బాబు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి మోదీ ప్రవేశ పెట్టిన సూపర్ జి ఎస్ టీ సూపర్ సేవింగ్స్ ప్రోగ్రామ్ దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో .సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ ప్రోగ్రామ్ యొక్క ఉద్దేశ్యం మరియు సూపర్ జి ఎస్ టీ వలన కలిగే ప్రయోజనాల గురించి తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఎంపీడీవో సుబ్బారెడ్డి, స్థానిక ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సురేష్ బాబు లు మాట్లాడుతూ ప్రాణరక్షక మందుల ధరలు,ఆసుపత్రులు,ల్యాబ్ పరికరాల ధరలపై జి ఎస్ టీ దాదాపు 5% నుండి 12% వరకు తగ్గుతాయని,అరుదైన వ్యాధులు,అవయమార్పిడి వంటి చికిత్సలలో జి ఎస్ టీ 0% అని,ఆరోగ్య జీవిత భీమా తీసుకోవడం సులభం అవుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే సూపర్ జి ఎస్ టీ సూపర్ సేవింగ్స్ అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించినారు. సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్, ఆరోగ్యానికి జీవితానికి సూపర్ ఆదా అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ఆరోగ్య రంగంలో పన్ను విధానం సులభతరం చేస్తూ ఔషధాల మీద పరీక్ష పరికరాల మీద ఖర్చు తగ్గుతుంది కావున వీటి పైన వినియోగదారులకు పూర్తిగా అవగాహన కల్పిస్తూ ప్రజలకు లాభదాయకమైన పన్ను వ్యవస్థను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని తెలియజేశారు. ముఖ్యంగా ఆయుర్వేద మందులు పైన, హెూమియోపతి, యునాని మందులు పైన ప్రాణ రక్షక మందులు, వైద్య పరికరాలు, డయాగ్నొస్టిక్ కిట్లు, కంటి సంరక్షణ పరికరాలు, డయాబెటిక్ ఫుడ్స్, డ్రై



ఫ్రూట్స్,యోగా, హెర్బల్ ఉత్పత్తులు,పంచకర్మ చికిత్సలు, మరియు ఈ కార్య క్రమంలో దువ్వూరు మెడికల్ స్టోర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్య నారాయణ, సెక్రటరీ రవ్వ అశోక్ కుమార్, ట్రెజరర్ ఎస్. అమీర్ బాషా ,మెడికల్ షాప్ యజమానులు, దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్,సూపర్వైజర్లు శివగంగరాజు , సువర్ణ, సూపర్ జిఎస్టి-సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వాహకుడు జి. రవి కృష్ణ కుమార్, జి ఎస్ టి ఆఫీసర్ ప్రొద్దుటూరు, మరియు ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్,ఏ ఎన్ మ్స్, ఆశా కార్యకర్తలు.ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రిమ్స్ కార్మికులను ఎవరని తొలగించవద్దని సూపర్డెంట్‌కు వినతి. పత్రం అందజేశారు

**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి. రాష్ట్రంలోని జిల్లా కేంద్ర ఆస్పత్రులలో పరిశుభ్రతగా ఉంచడంలో, కడప సర్వజన ఆసుపత్రి ఒకటని,అంతటి కీర్తిని తెచ్చిపెట్టిన ఘనత రిమ్స్ కార్మికులకే దక్కుతుందని, అలాంటి కార్మికులను ఏ ఒక్కరిని ఉద్యోగాల నుండి తొలగించవద్దని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి కోరారు.గురువారం రిమ్స్ సూపర్డెంట్ ను తన కార్యాలయం నందు కలసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రిమ్స్ నందు పనిచేస్తున్న వారిని తీసేయాల్సి వస్తే! పింఛన్లు మంజూరు చేయిస్తామని అమాయకులైన పేద ప్రజలను మోసం చేసి లక్షల రూపాయలను దోచేసిన గనులు ఇక్కడ పాతుకపోయారని, ఆర్ సి పి అలాంటి వారిని గుర్తించి సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిన, ఎటువంటి చర్యలు లేవని, చేతనైతే వారిని తొలగించాలని కోరారు.రిమ్స్ లో నూతనంగా పనిని దక్కించుకున్న గుత్తేదారుడు ఎం ఓ యు రాకముందే ఉన్న కార్మికులను తొలగించడం, కొత్త వారిని నియమించడం తదితర వాటిపై అధికారం చలాయిస్తున్నారని, పనిలో అజమాయిషి చూపిస్తున్నారని కార్మికులను తక్కువ చేసి చూస్తే సగించేది లేదని ఆయన హెచ్చరించారు.కష్టాన్ని నమ్ముకుని జీత బత్యాలపై ఆధారపడి పని చేస్తున్న కార్మికులను ఉద్యోగాల నుండి తొలగించటం అంటే! వారిని, వారి కుటుంబాన్ని



రోడ్డుపాలు చేయడమేనని, ఇంకా ఎంతోమంది అవసరం ఉన్నా ఆసుపత్రిలో ఉన్న వారిని తొలగించటం తగదని అన్నారు.ఆస్పత్రిలో వైద్యుల కొరత అధికంగా ఉందని, వైద్య పరికరాలను సమృద్ధిగా ఉండేలా చూడాలని, జిల్లా నలుమూలల నుండి వివిధ జబ్బులతో వచ్చిన రోగులు ఎవరు కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే మెరుగైన వైద్యాన్ని దించే విధంగా చూడాలన్నారు. రానున్న రోజుల్లో సమస్యను జిల్లా కలెక్టర్ కు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి తెలపరుస్తామన్నారు.కార్యక్రమంలో ఆర్టియు రాష్ట్ర కార్యదర్శి సిద్ధరామయ్య, ఆర్ సి పి నాయకులు విజయ్ కుమార్, రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

### డిఎస్ఎల్అర్ఓ మురళి కృష్ణ



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని డిఎస్ఎల్అర్ఓ మురళి కృష్ణ అన్నారు.మండలంలోని దౌలతపురంలో మండల సర్వేయర్ ఖాజా హుస్సేన్ ఆధ్వర్యంలో 43,44,45 నెం భూమిలో చేస్తున్న రీ సర్వేను గురువారం తహసీల్దార్ సరస్వతీతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన రైతులతో మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన ఈ రీసర్వే కార్యక్రమానికి రైతులు సహకరించాలన్నారు.రీ సర్వేతో గట్ల తాగదాలు ఉండవన్నారు.రీ సర్వేలో భూములకు హద్దులు నిర్ణయించడంతో పాటు ఎల్పి నంబర్లు కేటాయించడం జరుగుతుందన్నారు.ఈ పరిశీలనలో రీ సర్వే డిటి అర్చన, విఆర్ఓ,సర్వేయర్ఈశ్వర్,రెవిన్యూ సిబ్బంది, సర్వేయర్లు,రైతులు పాల్గొన్నారు.

## సూపర్ జి ఎస్ టీ 2,0 పై అవగాహన కార్యక్రమం



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరు యందు సూపర్ జి ఎస్ టీ ఆరోగ్యం,జీవితం కోసం కార్యక్రమం డాక్టర్ గవాస్కర్ రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ జి ఎస్ టీ 2.0 సంస్కరణల వలన ప్రజలకు నేరుగా లాభం చేకూర్చే పెద్దమార్పు , ప్రాణ రక్షక మందుల ధరలు జి ఎస్ టి పన్ను లేకుండా, ల్యాబ్ పరికరాలు, ఆసుపత్రి పరికరాలు 12 శాతం నుండి 5 శాతానికి తగ్గాయని, గుండె ,మూత్రపి ండాలు, రక్తపోటు, షుగర్ మందులు 12నుండి 5శాతానికి తగ్గాయని, ఆసుపత్రిపరికరా లు, కంటి అద్దాలు,లెన్స్,కంటి ఆపరేషన్లు, ఆయుర్వేద ,హోమియో ,అల్లోపతి మందుల ధరలు తగ్గింపు ద్వారా, ప్రజలకు వైద్యం అందుబాటులోకి వస్తుందని , ప్రతి కుటుంబం హెల్త్ ఇన్సూరెన్స్ జి ఎస్ టీ పన్ను లేకుండా ఉచితంగా పొందవచ్చునని,ప్రభుత్వం ఆరోగ్య రంగం లో ప్రవేశ పెట్టిన ఈ మార్పుల వలన. ఆరోగ్యం పేద ప్రజలకు అందుబాటులో కి వచ్చిందని ప్రజలు ఈ అవకాశాన్నీ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని తెలియచేసారు. ఈ సందర్భంగా తొండూరు ఆరోగ్యకేంద్రం తో పాటు గ్రామ ఆరోగ్యకేంద్రాలైన మల్లెల,బూచుపల్లి, ఇనగ లూరు, మడూరు ల యందు కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి మాతృత్వ రక్షిత అభియాన్ కార్యక్రమం లో గర్భవతులకు అన్ని రకాల సేవలు అందించారు. ఆరోగ్య కార్యకర్తలు సుబ్బలక్షుమ్మ,,లక్ష్మీదేవి గార్లు గర్భవతులకు జాకెట్లు, స్వీట్స్ పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య,హెల్త్ సూపర్వైజర్ శశికళ, గ్రామ కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని సోమేశ్వరీ,ల్యాబ్ టెక్నీషియన్ కుమారి, స్టాఫ్ నర్స్.అనూష,ఫార్మసిస్ట్ మోహన్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## హెచ్ఐవిని తరిమికొట్టాలి

### గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినిలకు అవగాహన



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సొసైటీ ఆదేశాల మేరకు అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు పులివెందులలోని స్థానిక కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఐ ఈ సి ప్రోగ్రామును గర్ల్స్ హై స్కూల్ పులివెందుల లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏసీ గంగిరెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవి ని తరిమి కొట్టాలి అని విద్యార్థులకు సూచనలు ఇవ్వడం జరిగింది .అలాగే ప్రాజెక్ట్ మేనేజర్ వల్లి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే హెచ్ఐవి నీ గురించి తెలుసుకోవడం మంచిదని చెప్పారు ప్రివెన్షన్ బెటర్ దేన్ క్యూర్ అని చెప్పడం జరిగింది ఏదైనా వ్యాధి వచ్చిన తర్వాత బాధపడే కంటే వ్యాధి రాకముందే దానికి నివారణ మార్గమని పిల్లలకు ప్రాజెక్ట్ మేనేజర్ వల్లి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏసీ గంగిరెడ్డి, శైలజ, రాజశేఖర్, ప్రాజెక్టు మేనేజర్ వల్లి, శాంతి, మేరీ, మొదలగు ఉపాధ్యాయ బృందం అలాగే సీడీయస్ బృందం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కండ్లను ప్రేమించండి- కంటి చూపు బాగా మెరుగుపరుచుకోండి




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఆరోగ్యకేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ హెచ్. సురేష్ బాబు ఆధ్వర్యంలో అక్టోబర్ 09 వ తేదీన ప్రపంచ ద్రుష్టి దినోత్సవంగా వరల్డ్ సైట్ డే గా జరుపుకొనుచున్నాము. ఈ సంవత్సరము తీముగా మీ కండ్లను ప్రేమించండి. ప్రజలు కండ్ల సంరక్షణ విషయం లో మన కండ్ల ప్రేమిస్తూ ప్రతి ఆరు నెలల కు ఒకసారి ప్రతి ఒకరు కంటికి కంటి డాక్టర్ ద్వారా కంటి పరీక్ష చేయించుకోవాలని మరియు కంటి చూపు తగ్గినపుడు డాక్టర్ ని సంప్రదించాలని తెలియ చేయడమైనది. ఈ కార్యక్రమంలో అప్తాలామిక్ ఆఫీసర్ జి. చంద్రమౌళి దువ్వూరు మండల పరిషత్ అధికారి జె. సుబ్బారెడ్డి , దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్,సూపర్వైజర్లు శివగ%శీ%గరాజు , సువర్ణ,మరియు , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్,ఏ ఎన్ మ్స్,ఆశా కార్యకర్తలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు పులివెందుల శ్రీ సాయి చైతన్య విద్యార్థి ఆజాద్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాష్ట్రస్థాయి అండర్ 19 హ్యాండ్ బాల్ పోటీలకు పులివెందుల శ్రీ సాయి చేతన్య జూనియర్ కాలేజీ విద్యార్థి ఎస్. మహమ్మద్ అజాద్ విద్యార్థి ఎంపిక కావడం జరిగిందని కళా శాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో జరిగినటువంటి హ్యాండ్ బాల్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థి మహమ్మద్ ఆజాద్ త్వరలో జరిగే అండర్ 19 రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలియజేస్తూ, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ శశి రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రామలింగారెడ్డి మరియు తోటి విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్’పై అవగాహన సదస్సు




**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ‘సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్’పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ చంద్రభాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ఏయే మందులపై ఎంత మేర జీఎస్టి తగ్గిందో డాక్టర్ ప్రవీణ్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం, పీహెచ్ఎన్ అరుణ కుమారి సూపర్వైజర్లు. శోభన్ బాబు, కృష్ణ ప్రియ, స్టాఫ్ నర్స్ లక్ష్మి కాంతమ్మ, ఫార్మసీ ఆఫీసర్ కేశవయ్య, డిజిటల్ అసిస్టెంట్ విజయలక్ష్మి, శోభారాణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ హెల్త్ అసిస్టెంట్( స్త్రీ) ఆశాలు,అంగన్వాడీ టీచర్లు,స్థానికులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ పల్లెలో మరణించిన వానరానికి అంత్యక్రియలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఈరోజు అనారోగ్యంతో ఒక వానరం (కోతి) మరణించడంతో, గ్రామస్తులు, శ్రీరామ గుడి భక్తులు కలిసి భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా గ్రామ నడిబొడ్డున ఉన్న శ్రీరాముని దేవాలయం ఎదురుగా ఉన్న వేప చెట్టు క్రింద పూడ్చిపెట్టి అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. అనారోగ్యంతో మరణించిన రామదూతకు (వానరానికి) జీవ కారుణ్యంతో రాముని గుడి ప్రాంగణం ఎదురుగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి అంత్యక్రియలు జరపడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బోధనేతర పనులను బహిష్కరించిన ఉపాధ్యాయులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు 10వ తేదీ నుండి బోధనేతర పనులను బహిష్కరిస్తున్నట్లు పోరుమామిళ్ల మండల ఫ్యాప్టో నాయకులు కె. పుల్లయ్య ,కె.చెన్నయ్య, రాంభూపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల మండల విద్యాశాఖ అధికారి ఎ. కొండిశెట్టి కి వినతి పత్రం సమర్పిస్తూ భోదనేతర పనుల వల్ల విద్యార్థులకు సరైన న్యాయం చేయలేక పోతున్నామని ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన విధులను మాత్రమే నిర్వహిస్తామని ఏ ఇతర బోధనేతర పనులను నిర్వహించబోమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల ఫ్యాప్టో నాయకులు చంద్రహాసరెడ్డి, బి. బాలరాజు,ఈశ్వర్ రావ్, వెంకట్రామిరెడ్డి ,జయరామి రెడ్డి, కె. ప్రసాద్, గురయ్య, చెన్నయ్య, భూపాలరెడ్డి, సీతారామిరెడ్డి, రామమోహనరెడ్డి అబ్దుల్ హుస్సేన్,బాష, నారాయణ రెడ్డి,గురుప్రసాద్ రావ్ డి.యల్. చంద్రశేఖర్,వారనాసి రవీంద్ర బాబు,జగన్, బి. రఘు రామిరెడ్డి, జి. తిరుపతి రెడ్డి యమ్. సి. గురయ్య, రామ్మోహన్ రెడ్డి, బాలచెన్నయ్య,సీతారామిరెడ్డి, ఖజా మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపేటలో అట్టహాసంగా మండల స్థాయి ఆటల పోటీలు



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన మండల అభివృద్ధి అధికారి దివిజా సంపతి, మండల విద్యాశాఖ అధికారి సత్య నాగరాజు, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల అంకిరెడ్డి, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు నిత్య ప్రభాకర్ పాల్గొన్నారు.అనంతరం ఎంపీడీవో దివిజా సంపతి మాట్లాడుతూ విద్యార్థులు ఆటల ద్వారా శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందతారని, క్రీడాకారులకు ప్రభుత్వం మూడు శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించిందని తెలిపారు. క్రీడా రంగంలో రాణించి జీవితంలో ఉన్నత స్థానాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఎంఈఓ సత్య నాగరాజు మాట్లాడుతూ ఆటల్లో గెలుపు, ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ప్రతి పోటీలో పాల్గొనాలని సూచించారు.ప్రధానోపాధ్యాయుడు బాల అంకిరెడ్డి మాట్లాడుతూ ఆటలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంచుతాయని అన్నారు. అనంతరం ఎస్జీఎఫ్ కోఆర్డినేటర్ సగిలి సుమన్ ఆటల పోటీలను ప్రారంభించారు.మండలంలోని వివిధ పాఠశాలల నుండి సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఉమేష్, కవిత, సునీత, ఏంజెల్, రంగసింహ, ఆనంద్ పాల్గొన్నారు

## పుల్లివీడు లో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని పులివీడు గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ తిమ్మారెడ్డి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గతంలో వస్తువుల వినియోగంపై జీఎస్టీ18% ఉండేదని, ప్రస్తుతం దీనిని కేంద్ర ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని 13% జిఎస్టి తగ్గించిందని దీనివలన పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగకరమన్నారు. జిఎస్టి తగ్గింపు విషయాన్ని ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ బద్వేల్ మండలం పరిధిలోని వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకుఅన్ని విలేజ్ హెల్త్ క్లినిక్స్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ప్రైవేట్ హాస్పిటల్ నందు భారత ప్రభుత్వము మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ అనే కార్యక్రమం పై సమావేశాలు ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు జరగడమైనది. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఆస్పత్రులు డాక్టర్లు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి,డాక్టర్ దివ్య తేజ మరియు డాక్టర్ పద్మావతి డాక్టర్ వెంకట సుమన్ మొదలగువారు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్.శ్రీనివాసులు డాక్టర్ శరత్చంద్ర,డాక్టర్ సౌమ్య మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె.చంద్రావతి హెల్త్ సూపర్వైజర్ వెంకటమ్మ మరియు ఆరోగ్య సిబ్బంది విలేజ్ హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ హెల్త్ ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు హెల్త్ అసిస్టెంట్ వి జనార్దన్ రావు ఎస్ శ్రీరాములయ్య పాల్గొని, కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ సూపర్ సేయింగ్ అనే కార్యక్రమంలో ఆరోగ్య భద్రతపై మరియు హోమియో మందులు మరియు ఆయుష్ మందులు ఆరోగ్య ఇన్సూరెన్స్ జీవిత భీమాపైన మరియు ఆస్పత్రుల యొక్క ఆపరేషన్ పరికరాల పైన షుగరు,బిపి పరికరాల పైన, ఔషధలపైన జీఎస్టి 15% ఉన్నది 5% కు తగ్గించడమైనదని అదేవిధంగా క్యాన్సర్కు సంబంధించిన మందులు పైన జీరో జిఎస్టి చేయడమైనదని కావున ప్రజలు ఈ యొక్క మంచి అవకాశం ఉపయోగించుకొని, మందులపైన డబ్బులు సేవ్ చేసుకొని, ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం ఆవశ్యకత ఎంతైనదని పేర్కొనడమైనది.




## సన్న నిమ్మ రైతులను ఆదుకోవాలి

### - గిట్టుబాటు ధర లేక రైతుల ఆందోళన



**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** సన్న నిమ్మ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని నాగులగుట్టపల్లిలో సన్న నిమ్మ కాయల మండిని తులసిరెడ్డి సందర్శించారు. గిట్టుబాటు ధర లేక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, కూలీలకు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నట్లు ఆయన వెల్లడించారు. గతంలో 800 కాయల మూట రూ.2-3 వేలకు పలికిందని, ప్రస్తుతం రూ.600 లకు అడుగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం ద్వారా రైతులను ఆదుకోవాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమర్నాథరెడ్డి, ఉత్తన్న, వెంకటేష్, రమణ, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0 సంస్కరణలపై అవగాహన




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలపై అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు తాళ్లపల్లి పిహెచ్సి వైద్యుడు డా.సులేమాన్ వెల్లడించారు. గురువారం తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జీఎస్టీ 2.0 పై సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ షఫిఉన్నిసా మాట్లాడుతూ ఆరోగ్య ఇన్సూరెన్స్, క్యాన్సర్ మందులకు సున్నా శాతం పన్ను, కంటి అద్దాలు, లెన్స్, ఆరోగ్య పరికరాలు, మందులు, ఔషధాలకీ 5 శాతం మేర పన్ను, పిల్లల సంరక్షణ, బేబి డైపర్స్ లపై జీఎస్టీ 14.29 శాతం మేర పన్ను ఉంటుందన్నారు.కార్యక్రమంలో పిహెచ్సి స్థల దాత సుబ్బరాయుడు, టిడిపి నాయకుడు గంగిరెడ్డి, సిహెచ్ఓలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల్లో బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నాం

### ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ పాలకొండయ్య,




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** పాఠశాలల్లో బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ కూశెట్టి పాలకొండయ్య.ఎస్టీయు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ విద్యా రంగంలో అవలంబిస్తున్న ప్రయోగాలను మరియు తిరోగమన విధానాలను వ్యతిరేకిస్తూ పాఠశాలల్లో 10వతేదీ నుండి కేవలం విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరు పాఠ్యాంశాల బోధన తప్ప మరే ఇతర కార్యక్రమాలను నిర్వహించబోమని అటువంటి బోధనేతర కార్యక్రమాలను అన్నీ బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు మైదుకూరు మండల విద్యాశాఖ అధికారి పద్మలతను కలిసి ఫ్యాప్టో నేతలు మెమొరాండం సమర్పించారు.జూన్ నెల నుంచి యోగాంధ్ర పేరుతోనూ. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ పెడుతున్న జిఎస్టి 2.0 పేరుతోనే మొక్కల పెంపకం, విద్యార్థుల వివరాలను ఆన్లైన్ చేయడం. విద్యా కానుకలను విద్యార్థులకు అందజేయడం వాటి వివరాలను కూడా ఆన్లైన్ చేయాల్సి రావడం రోజుకు ఒక నివేదికను ఎంఈఓ ఆఫీస్ కు పంపాల్సిన పరిస్థితి ఏర్పడి విద్యార్థులకు భోధన చేయడం మరిచిపోతున్నామన్నారు. అలాగే విద్యార్థుల అడ్మిషన్ ప్రక్రియ ఆన్లైన్ చేయాల్సి రావడం ఇవన్నీ ఉపాధ్యాయులకు బోధనకు ఆటంకంగా నిలుస్తున్న పరిస్థితుల్లో మరల అసెస్మెంట్ పుస్తకాలు టీచర్ హ్యాండ్ బుక్ ఉపాధ్యాయులకు మించిన భారంగా మారిన పరిస్థితిల్లో ఉపాధ్యాయులను బోధనకు దూరంగా విసిరి వేయడాన్ని నిరసిస్తూ బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు అలాగే ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఫ్యాప్టో నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి యాపరాల వెంకట సుబ్బయ్య,జిల్లా ఉపాధ్యక్షులు బి. కె సురేష్, రీజియన్ కన్వీనర్ కె.వెంకటేశ్వర రాజు,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యస్.రమణయ్య,బి.చెన్నకేశవ ప్రసాద్ ,ఎస్టీయు సీనియర్ నాయకులు గంగారపు చంద్ర శేఖర్,ఈనెపాటి ఈశ్వరయ్య, ఉండేలా రవీంద్ర రెడ్డి,నారాయణ ప్రసాద్, సుబ్బారాయుడు, విజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఔషధాల, ఆరోగ్య జీవిత బీమా పై జీఎస్టీ తగ్గింపుపై అవగాహన ర్యాలీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అర్బన్ పరిధిలో స్థానిక ఐయంఏ హాల్ నందు "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" ఔషధాల తగ్గింపు, ఆరోగ్య జీవిత భీమా పై అవగాహన సమావేశం మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఐయంఏ హాల్ నుండి విజయకుమార్ సర్కిల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత మాట్లాడుతూ ప్రజలకు తక్కువ జీఎస్టీ తో లభించే ఆరోగ్య ఉత్పత్తులు, మందులు, పరికరాలు, ఆరోగ్య జీవిత బీమా పై అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న వైద్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ చురుకుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల దీర్ఘకాలిక వ్యాధులకు ఉపయోగించే వివిధ రకాల మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు సంబంధిత పరికరాలు, దృష్టి సరి చేసే కళ్ల అద్దాలు 12 శాతం నుండి 5 శాతంకు తగ్గింపు, 36 రకాల ప్రాణ రక్షక క్యాన్సర్ అరుదైన వ్యాధుల మందులపై 12 శాతం నుండి 0 శాతం కు తగ్గింపు, జీవిత/ ఆరోగ్య భీమా సేవలు18 శాతం నుండి 0 శాతం కు తగ్గింపు, పేదలకు మరింత అందుబాటులో వైద్య సేవలు వుంటాయి కావున ప్రజలు తక్కువ ధరల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రవిచంద్ర రెడ్డి, ఐయంఏ అధ్యక్షులు డాక్టర్ వినోద్ కుమార్, సెక్రటరీ డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, జి ఎస్టీ నోడల్ ఆఫీసర్ రాజసింహ్మా రెడ్డి, హెల్త్ ఇన్సూరెన్సు మేనేజర్ శంకరయ్య, పట్టణ బి జె పి అధ్యక్షులు నరేంద్ర, నాయకులు భాస్కర్ రెడ్డి, వైద్యాధికారులు, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సూపర్వైజరీ సిబ్బంది, ఏ యన్ యం మరియు ఆశలు పాల్గొన్నారు.

## డీఎస్పీ, ప్రొద్దుటూరు రూరల్ పోలీసు సిబ్బందిని అభినందించిన ఎస్పీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు రూరల్ పోలీసు స్టేషను పరిధిలో జరిగిన మర్డర్ కేసును త్వరితగతిన ఛేదించిన డిఎస్పీ భావన ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు రూరల్ సి.ఐ ఎం.నాగభూషణం, సిబ్బందిని గురువారం జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందచేశారు. గురువారం జిల్లా కేంద్రమైన కడప నగరంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ, రూరల్ సిఐ, సిబ్బందిని ఎస్పీ అభినందిచడంతో పాటు మున్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ప్రశంశా పత్రాలు అందుకున్న వారిలో ప్రొద్దుటూరు డిఎస్పీ భావన, రూరల్ సి.ఐ ఎం.నాగభూషణ్, ఎస్.ఐలు బి.అరుణ్ రెడ్డి, కె.సి రాజు, సిబ్బంది కె.దేవదాసు, సి.శ్రీనివాసులు, జె. సునీల్, కె.లక్ష్మి ప్రసాద్, ఎం.చంద్రా నాయక్, కె.రఘురామి రెడ్డి, బి. రాజేష్, టి.వి రమణ, ఎం.మదన్ మోహన్ రెడ్డి, కె.వినోద్ కుమార్, కె.సుధాకర్ రెడ్డి, వై. రామసుబ్బయ్య వున్నారు.

## పాఠశాలను ఆకస్మిక తనఖీ చేసిన జి.సి.డి.ఓ



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** గురువారం అక్టోబర్ 9వ తేదీన గౌరవ జి.సి.డి.ఓ దార్ల రుతు ఆరోగ్య మేరీ , స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ లక్ష్మీ నరసింహ రాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 11వ పాఠశాల, ను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న ఒకేషనల్ టీచర్స్ షేక్ మౌలాలి (ఆటోమోటివ్) జే. వెంకట హేమంత్ రిటైల్ (ట్రేడ్) టీచర్స్ యొక్క ల్యాబ్ లను సందర్శించి రికార్డులను మరియు ప్రభుత్వము సప్లై చేసిన పరికరాలను పరిశీలించారు. వాటిని ఉపయోగించి విద్యార్థులకు బోధిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ ఒకేషనల్ కోర్సులు విద్యార్థులను స్వయం శక్తితో ఎదగడానికి ఉపయోగకరంగా ఉండాలని సూచించారు. ఆ తర్వాత ప్రధానో పాధ్యాయులు సమీర్ భాషను అడిగి పాఠశాల వివరాలను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒకేషనల్ టీచర్స్, సమగ్ర శిక్ష కౌన్సిలర్లు పాల్గొన్నారు

# మనసుకు ఆరోగ్యం మనకోసం
# మానసిక ఆరోగ్యం పై చైతన్యం అవసరం



**తలనొప్పికి మాత్ర కాదు. మానసిక బాధలకు వినడమే ఔషధం**

**మానసిక సమస్యలు బలహీనత కాదు - ధైర్యానికి పరీక్ష**

**లేబుల్స్ కాదు, లిసనింగ్, అపహాస్యం కాదు, కరుణ**

**గ్రామీణ ప్రాంతాల్లో మానసిక ఆరోగ్య సేవలకు నిహార్ హెల్త్ ఫౌండేషన్ కృషి..**

**వైద్య ఆరోగ్య పరిశోధన అధికారి డాక్టర్ సయ్యద్ మహమ్మద్ భాష..**




**కడప, మేజర్‌న్యూస్ :** నేడు అక్టోబర్ 10న, ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిహార్ హెల్త్ ఫౌండేషన్, కడప వారు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా సంస్థ వైద్య మరియు ఆరోగ్య పరిశోధన అధికారి డా.సయ్యద్ మహమూద్ బాషా మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం అనేది కేవలం మనస్సు స్థితిగతులకు మాత్రమే పరిమితమైనదికాదు, ఇది శరీరం, మనస్సు, ఆత్మ అనే మూడు అంశాల సమన్వయంతోనే పూర్తవుతుందని అన్నారు, ఇప్పటి తరం జీవిత శైలి వేగవంతంగా మారిపోతోంది, ప్రతి ఒక్కరికీ త్వరిత ఫలితాలు కావాలనిపిస్తుంది, తలనొప్పికి మాత్ర వేసుకోవడం, ఆందోళన వస్తే సెల్‌ఫోన్ చూస్తూ దృష్టి మళ్లించుకోవడం, బాధ కలిగినప్పుడు మౌనంగా ఉండిపోవడం వంటివి మనం సాధారణంగా చేస్తున్నప్పటికీ, ఇవి సమస్యకు పరిష్కారం కాదు, ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమే, అసలైన స్వస్థత అనేది సమస్యల మూలాలను అర్థం చేసుకొని వాటిని ఎదుర్కొన్నప్పుడే సాధ్యమవుతుంది, మానసిక సమస్యలకు మాత్రలు మాత్రమే పరిష్కారం కావు, కొన్నిసార్లు వినబడిన అనుభూతినే శక్తివంతమైన ఔషధంగా మారుతుంది, ప్రతి వ్యక్తి తన బాధను ఎవరో తీర్పుల్లేకుండా, కరుణతో విన్నారని అనిపించినప్పుడు అక్కడే మానసిక బలం పునరుద్ధరమవుతుంది, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు వినడం ఒక గొప్ప సాధనమని ఆయన పేర్కొన్నారు, మానసిక సమస్యలు అనేవి బలహీనత కాదు, అవి మన ధైర్యానికి పరీక్ష, ఒత్తిడులను, జీవిత సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకెళ్లే వారే నిజమైన ధైర్యవంతులు, సహాయం కోరడం తక్కువతనానికి సూచిక కాదు – అది ఒక మంచి నిర్ణయం, మన మనస్సులు కూడా మొక్కల వలె, వాటికి ప్రేమ, మద్దతు, నమ్మకం, ఆశ అవసరం. ఇవి అందినపుడే అవి ఆరోగ్యంగా పెరుగుతాయి అని డా.బాషా తెలిపారు, ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆయన అందరికీ ఇచ్చిన ముఖ్య సందేశం నిజమైన స్వస్థత ప్రయాణం ప్రారంభమవుతుంది మనం ఇతరులకు లేబుల్స్ పెట్టడం ఆపినప్పుడు, వినడాన్ని ప్రారంభించినప్పుడు, అపహాస్యం కాకుండా కరుణతో స్పందించినప్పుడు, ఇది ఒక మానవతా దిశగా జరిపే మార్పు, మనం తలచుకునే ప్రతి మాట, ప్రతి చర్య ఎవరికైనా మానసిక ఆధారంగా మారవచ్చు, కడప జిల్లాలో నిహార్ హెల్త్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు గ్రామీణ ప్రాంతాల్లో మానసిక ఆరోగ్యంపై చైతన్యం కల్పిస్తున్నాయి, డా. బాషా నేతృత్వంలో ఈ సంస్థ పలు గ్రామాల్లో ఉచిత కౌన్సిలింగ్ క్యాంపులు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజల మానసిక బలాన్ని పెంపొందించడంలో క్రియాశీలంగా పనిచేస్తోంది, ప్రత్యేకించి యువత, మహిళలు, వృద్ధుల కోసం వ్యక్తిగత మద్దతు కార్యక్రమాలు చేపట్టడంతో, నిహార్ హెల్త్ ఫౌండేషన్ సంస్థ అభినందనీయ సేవలందిస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటోంది, ఈ సందర్భంగా డా. బాషా ప్రతి ఒక్కరికి పిలుపునిస్తూ చెప్పారు, మానసిక ఆరోగ్యం కేవలం వైద్యుల పనే కాదు, ఇది సమాజమంతా కలిసి నిర్మించాల్సిన మనోభావ పరస్పరత., ప్రతి ఒక్కరు ఇతరుల బాధను అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలి వినాలి, తీర్పు విధించకుండా కరుణ చూపాలి, మన మనసుకు ఆరోగ్యం మనకోసమే అవసరం..

## అభివృద్ధి లక్ష్యాలు సాధించాలి

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్:** ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యం మేరకు.. పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జీఎస్ డబ్ల్యుఎస్ సేవలు, వైద్య ఆరోగ్య సదుపాయాలు, పౌరసరఫరాల, రైతు సేవా కేంద్రాల్లో సేవలు, పీఎంఏఈవై, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిహారం, ఎస్సీ కార్పొరేషన్ కొనుగోలు చేసిన వాహనాల పంపిణీ, పెన్షన్ల పునః మూల్యాంకనం తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్. డా.శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ అదితి సింగ్ హాజరయ్యారు. సీఎస్ వీసీ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, జీఎస్ డబ్ల్యూయస్ విభాగం యొక్క 3 అంచెల నిర్మాణం పూర్తి చేయాలన్నారు.సీజనల్ వ్యాధులు, డ్రగ్స్ పంపిణీ, ఆసుపత్రులలో పారిశుధ్యం, ఆసుపత్రులలో రోగ నిర్ధారణ సేవలపై దృష్టి సారించాలన్నారు. కొత్త స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ, రైతు సేవా కేంద్రాల తనిఖీ, రైస్ మిల్లులకు ట్యాగింగ్ మరియు తనిఖీ లు నిర్వహించాల న్నారు ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పురోగతి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రిలీఫ్ మొత్తం చెల్లింపులు చేపట్టాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ కొనుగోలు చేసిన వాహనాల పంపిణీ,పెన్షన్ల పునః మూల్యాంకనం వంటి మొదలైన అంశాలపై జిల కలెక్టర్ జిల్లా అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో సీపీఓ హాజరతయ్యా,జెడ్పీ సీఈవో ఓబులమ్మ,మెప్మా పిడి కిరణ్ కుమార్,సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి,ఇతర జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..!

**రూ. 28,24,385ల సీ.ఎం.సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రెడ్డి**



**బద్వేల్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వములో సామాన్య ప్రజలకు ఆపద సమయంలో ఆదుకోవడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంఅని బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రెడ్డి తెలిపారు. గురువారం బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ ప్రస్తుతం ఆసుపత్రిలలో రోగ నివారణ కొరకు అధికంగా డబ్బులు చెల్లించ లేని సామాన్య ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అనే కార్యక్రమం ఒక సంజీవిని లాంటిది అన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆయన పరిపాలన సారథ్యంలో సామాన్య ప్రజలు ఆరోగ్య సమస్యల దృష్ట్యా ఇబ్బందులకు గురికాకుండా వారి అవసరాల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధిని ఏర్పాటు చేసి ప్రజలకు అందజేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు ముఖ్యమంత్రి కార్యాలయానికి తమ ఆరోగ్య సమస్యలపై వివరించిన యెడల ఆసుపత్రి ఖర్చుల నిమిత్తమై ముఖ్యమంత్రి కార్యాలయం సిబ్బంది స్పందించి అనంతరం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 28,24,385 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యా లయం నందు టీడీపీ బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు అర్జీ పెట్టుకున్న లబ్ధిదారులకు చెక్కులను బాధితులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు వడ్లపూడి నాగభూషణం బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి భూపాలం నాగరాజా, శేఖర్‌రెడ్డి తదితర కార్యకర్తలు పాల్గొ న్నారు.

# మీ కళ్ళను ప్రేమించండి-దృష్టిని కాపాడండి

**- డాక్టర్ స్నేహ ప్రత్యూష - దృష్టి లోపం లేని సమాజం నిర్మిద్దాం - ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు**

**పులివెందుల మేజర్‌న్యూస్ :** కళ్ళను ప్రేమించండి దృష్టి ని కాపాడండి అని నగరిగుట్ట పట్టణ ప్రాథమిక వైద్యాశాల వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష పేర్కొన్నారు. ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ యూనిట్ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ల సంయుక్త ఆధ్వర్యంలో పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో మీ కళ్ళ ను ప్రేమించండి అనే అంశం పై కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన అవగాహనా కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ స్నేహ ప్రత్యూష మాట్లాడుతూ ఈ సృష్టి లోని అందాలను చూడాలంటే దృష్టి ముఖ్యం కావున ఆ దృష్టి ని కాపాడుకోవడానికి మీ కళ్ళను ప్రేమించాలని తద్వారా దృష్టి లోపం రాకుండా ఆకు కూరలు, గుడ్డు,చేపలు లాంటి సరైన పౌష్టికాహారం తీసుకొంటూ మనిషి బ్రతికి ఉన్నంతవరకు కళ్ళను కాపాడుకోవాలని మనిషి మరణానంతరం కూడా మన కళ్ళు బ్రతికి ఉండాలంటే నేత్రదానం చేయాలని, ఒక మనిషి మరణం తరువాత నేత్రదానం చేయడం ద్వారా అంధత్వం తో ఉన్న ఇద్దరు అంధులకు చూపు ఇవ్వవచ్చు అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని దానాలకన్నా నేత్రదానం ఎంతో పుణ్యకార్యం అని ఈ నేత్రదానానికి ప్రతి కుటుంబం అవగాహనా కలిగి దృష్టి లోపం లేని సమాజం నిర్మిద్దాం అని అలాగే నేత్రదానాన్ని ప్రోత్సహించాలన్నారు.వైస్ ప్రిన్సిపల్ బాలనారాయణ మాట్లాడుతూ మనిషి శరీరం లోని ప్రతి అవయవం చాలా ముఖ్యమైనవి అందులో నేత్రాల




ప్రాధాన్యత ప్రధానమైనది అని వాటిని సంరక్షించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణం తరువాత కూడా ఈ సృష్టి ని చూడాలి అంటే బ్రతికి ఉండగా దృష్టి ని కాపాడుకోవాలని, అలాగే కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు వయసు తో సంబంధం లేకుండా ఎవరు మరణించిన నేత్రదానం చేసేందుకు అర్హులే అని మరణించిన వ్యక్తి కేవలం కుటుంబ సభ్యుల అంగీకారం ఉంటే చాలు కావున నేత్రదానానికి అంగీకరించి 9966509364 కి సమాచారం అందించి నేత్రదానాన్ని ప్రోత్సహించాలన్నారు. అనంతరం నేత్రదానం నినాదాల పోస్టర్ లు ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమం లో కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1-2 ప్రోగ్రామ్ అధికారులు శ్రీనిత, శ్రీనివాసులు, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు చార్జీలను ప్రభుత్వమే నేరుగా నిధుల నుండి చెల్లిస్తుంది

**-చిలమకూరు పంచాయతీ కార్యదర్శి శ్రీలత సర్పంచ్ శరత్ కుమార్‌లు**



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్కీములకు సంబంధించి కరెంటు చార్జీలను ప్రభుత్వమే నేరుగా నిధులనుంచి చెల్లిస్తుందని పంచాయతీ నిధులు ఒక పైసా కూడా కరెంట్ రీఛార్జ్ లకు చెల్లించమని చిలమకూరు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీలత పేర్కొన్నారు. గురువారం సచివాలయం లో సర్పంచ్ శరత్ కుమార్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు చిలమకూరు గ్రామంలో ప్రజలకు త్రాగునీటి వసతి,వీధిలైట్లు ఇతర స్కీములనీ కలిపి 64 స్కీములు ఉన్నాయని అన్నారు. అందులో ఈ స్కీములకు సంబంధించి కరెంటు చార్జీలను ప్రభుత్వమే నేరుగా జీవో ప్రకారం చార్జీలను చెల్లిస్తుందన్నారు. అయితే ఇటీవల మురళి అనే వ్యక్తి వాటర్ ప్లాంట్ చార్జీలను పంచాయతీ నిధుల నుంచి చెల్లించినట్లు ఆరోపించారని అన్నారు. ఈ మేరకు విచారణ చేయగా విద్యుత్ శాఖ నుంచి కరెంటు చార్జీలకు సంబంధించి బిల్లుల చెల్లింపు నివేదికలను తెప్పించుకునే పరిశీలించామన్నారు. ప్రభుత్వమే చెల్లించుటకు కరెంటు చార్జీలను చెల్లించుటకు ప్రత్యేక జీవోను విడుదల చేసిందని ఆ జీవో ప్రకారమే కరెంటు చార్జీలను ప్రభుత్వమే నేరుగా చెల్లిస్తూ వస్తుందనీ అన్నారు.

## చిలంకూరు యర్రగుంట్లలో జీఎస్టీ వియోగం పై అవగాహన




**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ విని యోగం పై ఎర్రగుంట్ల, చిలంకూరుల ప్రభుత్వ ఆసుపత్రుల ఆధ్వర్యంలో అవ గాహన ర్యాలీ నిర్వహించారు. పిహెచ్సి, పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్లు శ్రీనాథ్ రెడ్డి, సుబ్బారెడ్డి వెల్లడించారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జీఎస్టీ 2.0 పై సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆరోగ్య ఇన్సూరెన్స్, క్యాన్సర్ మందు లకు సున్నా శాతం పన్ను, కంటి అద్దాలు, లెన్స్, ఆరోగ్య పరికరాలు, మందులు, ఔషధాలకీ 5 శాతం మేర పన్ను, పిల్లల సంరక్షణ, బేబి డైపర్స్ లపై జీఎస్టీ 14.29 శాతం మేర పన్ను ఉంటుందన్నారు. చిలమూరులో ఎంపీడీవో వెంకటరమణ పాల్గొని ర్యాలీని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లతోనే మోదీ గెలుపు

**ఖాజీపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ ఫయాజ్**



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఓట్ చోర్-గద్దీ చోడ్ (ఓట్ల దొంగ-గద్దె దిగండి) నినాదంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ ఫయాజ్ గురువారం సాయంత్రం ఖాజీపేట లో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహి ంచారు. స్థానిక ప్రజలతో ఆయన మమేకమై సంత కాలు సేకరించారు. ఓట్ల చోరీ వ్యవ హారంపై రాహుల్‌గాంధీ చేస్తున్న పోరా టాన్ని ప్రజలకు డాక్టర్ ఫయాజ్ వివరిం చారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిల వాలని కోరారు. దేశంలో ఓట్ల చోరీ జరిగిందని, దొంగ ఓట్లతో మోదీ గెలి చారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ప్రజలు స్వచ్ఛం దంగా ముందుకువచ్చి సంతకాలు చేస్తున్నారన్నారు.ఇటీవల భారత దేశంలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై బూటుతో దాడిచేయడాన్నీ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు

## తుమ్మలపల్లిలో ఘర్షణ

**డబ్బులు బాకీ విషయంపై కత్తులతో దాడి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలోని తుమ్మలపల్లె గ్రామంలో గురువారం డబ్బుల భాకి విషయంపై గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి నాగయ్య రామాంజనేయరెడ్డిలు కత్తులతో ఇరువర్గాల మధ్య దాడులకు దిగారు. ఈ దాడిలో ఇది వర్గాలకు చెందిన నలుగురికి గాయాలు అయ్యాయి పోలీసుల కథల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తుమ్మల పల్లె గ్రామానికి చెందిన నాగయ్య అనే వ్యక్తి రామాంజనేయు రెడ్డి దగ్గర నుంచి 90 లక్షల రూపాయలు డబ్బులు తీసుకున్నాడు. ఈ డబ్బులు మూడు సంవత్సరాల లోపల తిరిగి చెల్లించాలి ప్రతి ఏడాది వడ్డీ డబ్బులు కట్టాలి అని వీలునామా రాయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాదిలో ఆరు లక్షల రూపాయలు వడ్డీ డబ్బులు కట్టలేదని డబ్బులు విషయంపై రామాంజనేయరెడ్డి నాగయ్యలు ఇరు వర్గాలకు చెందిన వారు దాడిచేసుకున్నారు. ఈ దాడిలో నాగయ్యతో పాటు ఆయన కుమారుడుఅనిల్ కుమార్ రెడ్డికి రామాంజనేయులు రెడ్డి వర్గానికి చెందిన గంగాధర్ రెడ్డి మల్లారెడ్డి లకు గాయాలయ్యాయి. దీంతో చికిత్స కోసం వారిని 108 వాహనంలో కడప రోడ్డులో ఉన్న ప్రభుత్వ సర్వజన ఆస్పతులు తరలించారు. విషం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి నాగయ్య రామాంజ నేయుల ఘర్షణ కు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బస్ ఢీకొని వృద్ధురాలికి గాయాలు

**- కేసు నమోదు చేసిన పోలీసులు**



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలోని చింతకొమ్మదిన్నె మండ లంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. కృష్ణాపురం సాక్షి సర్కిల్ వద్ద గురువారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో రోడ్డుప్రమాదం జరిగింది. కడప నుండి పులివెందుల వైపు వెళ్తున్న ఏ.పి. 04 టి.ఎక్స్ 7997 నంబరు గల ప్రైవేట్ బస్, రోడ్డు దాటుతున్న ఓ వృద్ధురాలిని ఢీకొట్టింది. ప్రమాదంలో వెంగమాంబ (వయసు సుమారు 78) అనే వృద్ధురాలు స్వల్పంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ఆమెను స్థానికులు హుటా హుటిన రిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తు న్నారు.వృద్ధురాలి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదని, ఆమె చిరునామా గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమం



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎస్పీనచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు గురువారం కడప నగరంలోని రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ వై.ఎస్.ఆర్ సర్కిల్ వద్ద వాహనదారులకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కారును నడిపేటప్పుడు డ్రైవర్ తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని వారికి సూచించారు . మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడటం ప్రమాదకరమని వారిని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఒక కుటుంబం ఆర్థికంగా ఎంతో నష్టపోతుందని, కుటుంబ పెద్ద తీవ్రంగా గాయపడితే కుటుంబ సభ్యుల రోడ్డును పడే అవకాశం ఉందన్నారు. అందరూ తమ వంతు బాధ్యత గా రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు కృషి చేయాలని ఎస్సై సుభాష్ చంద్రబోస్ వారిని కోరారు.

# పాఠాలు మాత్రమే చెబుతాం

### ఎస్టీయూఏపీ నేత సంగమేశ్వర రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** విద్యారంగంలో అవలంభిస్తున్న ప్రయోగాలు, తిరోగమన విధానాలను వ్యతిరేకిస్తూ.. కేవలం విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, పాఠ్యాంశాల బోధన మాత్రమే చెబుతామని ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి అన్నారు. రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు గురువారం స్థానిక ఎంఇఓ స్టాలిన్ బిజాక్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు ఫ్యాప్టో నేతలు, ఎంఇఓకు తెలియజేశారు. అలాగే ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు ధర్మారెడ్డి, సుకన్య, చంద్రకళ, రాజేశ్వరి, సులోచన, రాయుడు, నరసింహారెడ్డి, గోవర్ధన్, మహబూబ్ బాషా, రియాజ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కడప డిపోలో గేట్ మీటింగ్



**కడప టౌన్,మేజర్ న్యూస్ :** రీజినల్ కమిటీ పిలుపు మేరకు కడప డిపో నందు టీ విరామ సమయంలో గేట్ మీటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.కడప డిపో కమిటీ ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రీజినల్ ప్రెసిడెంట్ పి. నాగముని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్యారేజ్ ను పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ వర్తని గతంలో అమలు చేస్తున్న పాత విధానమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎంయు.ఏ నాయకులు మల్లేసు, టిఎం బాషా, నాగరాజు, రామచంద్ర, శ్రీధర్, భాస్కర్, మున్నా తదితరులు పాల్గొన్నారు. తమ డిమాండ్ల సాధన కొరకు వారు నినాదాలు చేశారు. యూనియన్ నాయకులు సంఘీభావం ప్రకటించారు

# భవిత కేంద్రానికి దాతల సహకారం



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక భవిత దివ్యాంగుల కేంద్ర చిన్నారులకు దాత సుభాష్ టీ షర్ట్‌లను అందజేశారు. గురువారం సుభాష్ పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎంఇఓ స్టాలిన్ బిజాక్ మాట్లాడుతూ భవిత చిన్నారులకు సేవ చేయడం దైవంతో సమాన మన్నారు. దాతకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత సుభాష్ స్నేహితులు గాలిహరిప్రసాద్, సలీం, వినోద్, ఓబులేసు, ఈశ్వర్ రెడ్డి, భవిత సిబ్బంది యశోద, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" అవగాహన ర్యాలీ

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ప్రజల్లో అవగాహన కల్పించడానికి, "సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్" రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా జిల్లావైద్య ఆరోగ్యశాఖధికారి ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు.సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై స్థానిక ఐ.ఎం. ఏ హాల్ నుండి సెవెన్ రోడ్స్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఐ.ఎం. ఏ. హాల్‌లో సమావేశం నిర్వహించి జీఎస్టీ 2.0 పై ప్రతిజ్ఞ చేశారు.ఈ సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డాక్టర్ కె. నాగరాజు మాట్లాడుతూ జి.ఎస్. టి 2.0 సంస్కరణలు పేదలకు మరింత అందుబాటులోకి వైద్య సేవలు, వ్యక్తి గత ఆరోగ్య భవిత భీమా పాలసీ ప్రీమియం పై 18,% నుండి పన్ను పూర్తి గా తగ్గించారని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధుల మందులపై, డైగ్నోస్టిక్ టెస్ట్ కిట్స్ పై కూడా పన్ను పూర్తిగా తగ్గించారని తెలిపారు. ఈ సమాచారాన్ని ఆరోగ్యసిబ్బంది ప్రజలకు తెలపాలని ప్రజలకు వ్యక్తి గత ఆరోగ్యభీమా గురించి అవగాహనా కల్పించాలన్నారు.అడిషనల్ కమిషనర్ అఫ్ మునిసిపల్ కమిషనర్ రాకేష్ మాట్లాడుతూ.. విలేజ్ లెవెల్ లో ఆరోగ్యకార్యకర్తలు, ఆశా వర్కర్లు ప్రజలకు తెలపాలని కోరారు.ప్రజలు నూతన జి.ఎస్. టి విధానం ద్వారా వస్తువులు మరియు సేవలపై లభించే ఆర్థిక ప్రయోజనాలను తెలుసుకొని, "సూపర్ సేవింగ్స్" అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అఫ్ సేల్ టాక్స్ ఆఫీసర్ పద్మావతి, జాయింట్ కమిషనర్ అఫ్ సేల్ టాక్స్ డాక్టర్ జమున,ఐ ఎం ఏ అధ్యక్షుడు అవ్వారు,డెమో. భారతి, మలేరియా అధికారి మనోరమ,వేదాంత హాస్పిటల్ డాక్టర్ క్రాంతికుమార్,ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం అర్జున్,డాక్టర్ చంద్రశేఖరెడ్డి,డాక్టర్. శశిభూషనరెడ్డి, డాక్టర్ ఉమామహేష్ కుమార్, డాక్టర్. రవిబాబు, డాక్టర్. ప్రవీణ్, డాక్టర్. వెంకటాచంద్రారెడ్డి, ప్రోగ్రాఆఫీసర్స్, హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలు ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై అవగాహన




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందులలో నిడి ప్యూటీ డిమ్‌హెచ్ఓ డాక్టర్. ఖాజా మొద్దీన్ అధికారి, డిప్యూటీ హేచ్ఈఓ ఆర్. ప్రసన్నలత, ఈరోజు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై పులివెందుల పరిధిలోని యూపీహెచ్‌సి నగరి గుట్ట, హాస్పిటల్ శరణ్య ప్రైవేట్ ఆసుపత్రి, తులసమ్మ, బాలాజీ నర్సింగ్ ఆసుపత్రి, మరియు రాజారాఘవేంద్ర, మారుతీ హాస్పిటల్, శ్రీసిరి హాస్పిటల్ మరియునీరజ హాస్పిటల్, నందు అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యంగా వైద్య పరికరాలు మందులు పై జీఎస్టీ తగ్గింపు వివరాలను తెలియపరుస్తూ ప్రాణాధర మందులపై జీరో టాక్స్, సాధారణ మందులపై 5%, గ్లూకోమీటర్ ,టెస్ట్ స్ట్రిప్స్ పై 5%, ధర్మామీటర్ ,మెడికల్ ఆక్సిజన్, రోగ నిర్ధారణ కిట్లు, కళ్ళ జోళ్ళు ,లెన్సులు, వైద్య పరికరాలు, ఆయుర్వేద హోమియోపతి మందులపై 5% మాత్రమే ఉన్నదని, ఆరోగ్య బీమా పై పూర్తిగా జీఎస్టి తీసి వేయడమైనదని తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశం అవినియోగించుకుని ఆర్థిక భారం నుంచి వెలుసుబాటు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్నేహ ప్రతుసా, డాక్టర్ శరణ్య, డాక్టర్ వసుంధర, డాక్టర్ మనిస్వి ని డాక్టర్ శిరీష, డాక్టర్. నీరజ, ఎన్మ్స్, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిపో ముందు ధర్నా



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం నేషనల్ మజ్దూర్ యూనియన్ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మైదుకూరు ఏపియస్ డిపో గేట్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. 2019 సర్కులర్ ను కచ్చితంగా అమలు చేయాలని. సర్కులర్ కు వ్యతిరేకంగా దూరప్రాంత ఓఎంఎస్ సర్వీస్ లకు పంపిస్తున్న ఆన్ కాల్ డ్రైవర్లను తొలగించాలని. నాసిరకం పేపర్ రోల్స్ స్థానంలో నాణ్యమైన పేపర్ రోల్స్ సప్లై చేయాలని. నిబంధనకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కడప డిపో మేనేజర్ చర్యలను అరికట్టాలని. డిపిటిఓ పక్షపాత వైఖరి నశించాలని. గ్యారేజీ ఉద్యోగస్తులకు ఇచ్చిన అక్రమ చార్జిసీట్లు రద్దు చేయాలని. మహిళలకు చైల్డ్ కేర్ లీవ్‌లను మంజూరు చేయాలని. పులివెందుల జమ్మలమడుగు పల్లె వెలుగు ఓఎంఎస్ సర్వీస్ లను కండక్టర్ సర్వీస్‌గా మార్చాలని. శ్రీశక్తి పథకం అమలు ద్వారా రద్దీ పెరిగిన రూట్‌ల యందు అదనపు బస్సు సౌకర్యం కల్పించాలని. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న లీగల్ సమస్యలను పరిష్కారం చేయాలని. ఈపాస్ ట్రిమ్స్‌కు నూతన కవర్లను తెప్పించాలని. కంట్రోల్ పాయింట్ నందు బస్సులలో చార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేయాలని. శ్రీ శక్తి పథకం అమలు వల్ల ఏర్పడిన సమస్యలను పరిష్కరించాలని. అక్రమ డెబిట్లను రద్దు చేయాలని. నిబంధనలు పాటించకుండా కేసులు వ్రాస్తున్న తనిఖీ అధికారులను విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ గేట్ మీటింగ్ నందు డిపో సెక్రటరీ వి.ఎస్ రాయుడు, గ్యారేజ్ కార్యదర్శి వై. ఎస్. రాయుడు, ట్రెజరర్ యన్.ఎస్ రాయుడు, ఎం.వి. రావు, పి ఎస్. రెడ్డి, పి.ఎస్ గంగాధర్, బి.ఎంరెడ్డి, ఎస్.జి. రెడ్డి, సి హెచ్ యన్. రెడ్డి, పి. పోతులూరయ్య, యన్. పోలయ్య, యన్.సి. కె రెడ్డి, జె.ఎస్. రావు, జి.ఎస్ వాసులు, పి.నాగరాజు, కె. సి.బాలయ్య, పి.బి.రెడ్డి, ఏ. సుధాకర్, కె వి ఎస్ రావు మరియు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్ జీఎస్టీ, 2.0 సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు



**కలసపాడు మేజర్‌న్యూస్:** భారత దేశ ప్రభుత్వం జీఎస్టీ 2.0 సంస్కరణలు తీసుకురావటం చాలా శుభ పరిణామం అని కలస పాడు పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్. సాయితేజ తెలిపారు. 2017లో జీఎస్టీ వచ్చినప్పటి నుండి నుండి దేశంలో నేరుగా ఎక్కువ లాభం చేకూర్చే పెద్ద మార్పు అని దానిలో ముఖ్యంగా మందుల రేటు తగ్గించడం, ఆరోగ్య సేవలపై పన్నులు తగ్గించడం ప్రతి కుటుంబం ఆరోగ్య బీమా సౌకర్యం పొందేలా చేయడం కేంద్ర ప్రభుత్వ ఉద్దేశమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. సాయితేజ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు స్థానిక పీహెచ్ సిలో " సూపర్ జీఎస్టీ, సూపర్ అదా" అనే నినాదంతో వైద్య సిబ్బందికి, ప్రజలకు అవగాహన కల్పించిన కల్పిస్తూ జీఎస్టీ సంస్కరణల వల్ల కలుగు ఉపయోగాలు తెలిపారు. ప్రాణ రక్ష మందుల ధరలు తగ్గుతాయని, ఆరోగ్య జీవిత బీమా తీసుకోవడం సులభతరం అవుతుందని, ఆస్పత్రులు, ల్యాబ్ పరికరాలు చవకగా దొరుకుతాయని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్య క్రమం కలస పాడు మండలం లోని అన్ని విలేజ్ క్లినిక్‌లలో ఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు ఆశలు అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి వెంకట సుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, ఎంఎల్‌హెచ్‌పిలు నవీన్, శ్రీను, ఏఎన్ఎంలు లక్ష్మీదేవి, జసింత, ఆశలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవు..!

### అనుమతి లేకుండా ప్రభుత్వ భూములు ఆక్రమించరాదు.
### బద్వేల్ తహశీల్దారు ఉదయ భాస్కర్ రాజు



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ మరియు మండల పరిధిలో ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఆక్రమణదారులపై క్రిమినల్ చర్యలు తప్పవని బద్వేల్ తహశీల్దారు ఉదయ భాస్కర్ రాజు తెలిపారు. గురువారం బద్వేల్ మండలం తెలగాపురం గ్రామానికి చెందిన శ్రీమనికాల వెంకటసుబ్బయ్య, తండ్రి సుబ్బయ్య అనువారు తిప్పనపల్లి రెవిన్యూ గ్రామం సర్వే నెం.407-1 విస్తీర్ణం ఎ 3.23 సెంట్లు సర్వే నెం.410 ఎ 0.60 సెంట్లు సర్వే నెం.416-1 ఎ 0.90 సెంట్లు ప్రభుత్వ భూమిని అనధికారికంగా పోల్స్ నాటి ఆక్రమించాడనీ విషయం తెలుసుకున్న బద్వేల్ రెవిన్యూ అధికారులు గురువారం సాయంత్రం సదరు పోల్స్‌ను మండల రెవెన్యూ అధికారి ఉదయ భాస్కర్ రాజు ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది తొలగించి సదరు ఆక్రమించిన స్థలాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా తిప్పనపల్లె గ్రామానికి కు చెందిన బొంత గోపాల్ రెడ్డి, తండ్రి గోపిరెడ్డి అనువారు తిప్పనపల్లి రెవిన్యూ గ్రామం సర్వే నెం.413 విస్తీర్ణం ఎ 1.70 సెంట్లు సర్వే నెం.414 ఎ 4.15 సెంట్లు ప్రభుత్వ భూమిని అనధికారికంగా పోల్స్ వేయడం నేరమన్నారు.ప్రభుత్వ భూమిని ఎంతటి వారినైనా వదలే ప్రసక్తిలేదని హెచ్చరించారు.

## ఖాజీపేట మండలంలో ఈ-క్రాప్ నమోదు పరిశీలన



ఖాజీపేట, మేజర్‌న్యూస్: మండలంలోని పుల్లూరు, అప్పనపల్లి రిజర్వ్‌మెంట్ గ్రామాల్లో గురువారం వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు చంద్ర నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు వ్యవసాయ అధికారి గోవర్ధన్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. రైతుల ఈ%-%క్రాప్ డేటా నమోదు విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, పంటల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమం ద్వారా రైతులకు పారదర్శక సేవలు అందించడమే లక్ష్యమని చంద్ర నాయక్ తెలిపారు. కార్యక్రమంలో కాజీపేట మండల వ్యవసాయ అధికారిని నాగార్జున పాల్గొన్నారు.

## పుల్లారెడ్డి పల్లె గ్రీన్ అంబాసిడర్ తొలగింపు



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని పుల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన గ్రీన్ అంబాసిడర్లను గత 15 సంవత్సరాల నుండి పారిశుద్ధ కార్మికులుగా ఉంటున్న వారిని తొలగించ డం విడ్డూరం పుల్లారెడ్డిపల్లికి చెందిన వెంబడి ఎల్లయ్య సుశీల అనేవారు గత 15 సంవత్సరాల క్రితం ఎస్ డబ్లు పిసికి డంపింగ్ యార్డ్ స్థలం ఉచితంగా యార్డ్ నిర్మాణానికి ఇవ్వగా దానిలో పనిచేయుటకు అంబాసిడర్లుగా ఎల్లయ్యను సుశీలను నియమించారు అయితే వీరు టిడిపి వారు అనే నెపంతో 18 నెలల నుండి జీతాలు ఇవ్వకుండా సర్పంచి నిధులు దుర్వినియోగం చేసినారని వారు వాపోయారు మా జీతం ఎందుకు ఇవ్వరు ప్రశ్నించినందుకు వారిని వారం క్రితం గ్రీన్ అంబాసిడర్లుగా తొలగించి కొత్తవారిని సర్పంచి రెవెల్యూషన్ ద్వారా నియమించారు మా జీతం మాకు ఇచ్చి కొత్తవారిని నియమించుకోమని వారు వేడుకుంటున్నారు

## రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది

### మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష ఆరోపణలు




కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది. కుటీర పరిశ్రమ పేరిట నకిలీ మద్యం తయారీ జరుగుతోందని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాష ఆరోపించారు. కడప నగరంలోని అంజాద్ భాష నివాస కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 54 వేల బెల్ట్ షాప్ లను రద్దు చేశామన్నారు. ప్రస్తుతం మద్యానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు మారారు. నాడు ఎన్టీఆర్ సంపూర్ణ మద్యపానం అమలు చేస్తే తిరిగి మద్యం విక్రయాలను చంద్రబాబు ప్రారంభించారు. చంద్రబాబు విజనరీ నాయకుడంటే బహుశా ఇదేనేమో అని ఆరోపించారు. రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి ఉద్యోగ, ఉపాధి కల్పిస్తారని ప్రజలు భావించారు. కానీ కల్తీ మద్యం కుటీర పరిశ్రమలా నిర్వహిస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందన్నారు. రాష్ట్రంలో వేల కోట్ల నకిలీ మద్యం వ్యాపారం సాగిస్తున్నారని అంజాద్ భాష ఆరోపించారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు పోతుంటే ప్రశ్నించే పరిస్థితి లేదు. ఎందుకంటె ప్యాకేజీ కోసమే పవన్ మాట్లా డం లేదు. పవన్ ప్యాకేజీ స్టార్ అని ఈరోజు నిరూపణ అయ్యింది. ఏ సమస్య ఉత్పన్నమైన నోరు మెదపడంలేదు. పవన్ భూమిపై నడవటం లేదు గాల్లో చక్కర్లు కొడుతున్నాడు. గతంలో జగన్ ను గాల్లో తిరుగుతున్నారని ఆరోపించారు. ఇప్పుడు నువ్వు చేస్తున్నదేంటి పవన్ అంటూ అంజాద్ భాష ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ,బసవరాజు, కె.బాబు, చాక్లెట్ గౌస్, అజ్మతుల్లా, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు నాగయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి మునిశేఖర్ రెడ్డి, నగర కార్యదర్శి మాస్టర్ అహ్మద్, నాయకులు కృష్ణ, వెంకటరావు, సలీం సాహెబ్, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకం భవిష్యత్ తరాలకు సంరక్షణ

బ్రహ్మంగారి మఠం మేజర్‌న్యూస్: బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని స్థానిక విరాట్ నగర్ గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ ప్రాంగణంలో శ్రీ యోగి వేమన యూనివర్సిటీ అనుబంధ సంస్థ కళాశాల అయిన శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ స్పెషల్ క్యాంప్ లో భాగంగా గురువారం నాడు బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని సోమిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని విరాట్ నగర్ గ్రామంలో ఉన్న పోస్ట్ ఆఫీస్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి మరియు వాటి పెంపకం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ అయిన మాధవ రెడ్డి మరియు ఎస్.కె వల్లి వారి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గూడూరు కిరణ్ పర్యవేక్షణలో కళాశాల సిబ్బంది, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులు అందరూ పాల్గొని మొక్కలు మరియు చెట్ల ప్రాముఖ్యత గురించి వాటిని నాటడం పై అవగాహన కల్పించి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్ల ప్రాముఖ్యత పర్యావరణాన్ని కాపాడటం, స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించడం, వాతావరణ మార్పులను ఎదుర్కోవడం, భూమి కోతలు నివారించడం, వన్యప్రాణుల ఆవాసాలను కల్పించడం వంటివి మొక్కల పెంపకం ద్వారా ఈ ప్రయోజనం పొందవచ్చు అన్నారు. ఈ క్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయడం ద్వారా స్థానిక



ప్రదేశాలలో బాధ్యతగా మొక్కలు పెంపకం పై భవిష్యత్ తరాలకు సంరక్షణ అని ఈ విధంగా ప్రోత్సహించవచ్చు అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు కామర్స్ లెక్చరర్ జగన్, మ్యాథ్స్ లెక్చరర్ శారద, బాటనీ లెక్చరర్ బాల సుబ్బయ్య, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది సబ్ పోస్ట్ మాస్టర్ సత్యబాబు, పోస్ట్ మ్యాన్ పండిట్ (నాయుడు), రమణ,రాందాస్ నాయక్, మల్లేపల్లి ఈడీఎంసీ నాగేశ్వరి, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనం కరపత్రాలు విడుదల

### నియోజకవర్గ ఇన్చార్జ్ నరసింహ మాదిగ



కమలాపురం, మేజర్‌న్యూస్ : ఎమ్మార్ పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఈనెల 15 తారీకు నందు కడప టౌన్ నందు రాజరాజేశ్వరి కళ్యాణమండపం నందు సభ జరుగును ఈ సభను విజయవంతం చేయడంలో భాగంగా గ్రామ గ్రామం తిరుగుతూ కరపత్రాలు విడుదల చేస్తూ ఈ సభ విజయవంతం చేయడంలో భాగంగా కమలాపురం టౌన్ నందు గిడ్డంగు వీధి మాదిగ వీధి నందు గురువారం కరపత్రాలు నియోజకవర్గ ఇన్చార్జి నరసింహ మాదిగ ఆధ్వర్యంలో ఈ కరపత్రం విడుదల చేయడం జరిగినది ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగ ఫలాల అట్టడుగు వర్గాలకు చెరువ చేయాల నే దృఢ సంకల్పముతో మాదిగ ఉపకులాల చిరుకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనకై పోరాడిన మన అన్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాచిరెడ్డిపల్లి మునయ్య. దేవా. సుబ్బరాయుడు. పూజ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మహర్షి హైస్కూల్ నందు ఎస్ఎస్‌జిఎఫ్ సెలక్షన్స్, టోర్నమెంట్




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలో ఎస్ఎస్ఆఫ్ స్కూల్ గేమ్స్ డివిజనల్ స్థాయికి ఎంపిక పట్టణంలోని శ్రీమహర్షి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు గురువారం ఎస్.ఎస్.జి.ఎఫ్ సెలెక్షన్స్ కమ్ టోర్నమెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ కొండిశెట్టి సెలక్షన్ కమిటీ సభ్యులు, పిఈటి ఉపాధ్యాయులు స్కూల్ కరస్పాండెంట్ మోహన్, భాస్కర్, వ్యాయమ ఉపాధ్యాయులు రవిచంద్రుడు, రవికుమార్, రమాదేవి, గీతలు పాల్గొని అండర్ 14,17 బాలికలు, బాలుర విభాగంలో వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో సెలక్షన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలో సెలెక్షన్ అయినా వారందరినీ డివిజనల్ స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని వారు తెలిపారు. పోటీల అనంతరం స్కూల్ యాజమాన్యం అందరి వ్యాయామ ఉపాధ్యాయులకి మరియు సెలక్షన్ కమిటీకి పూలమాలలతో శాలువాలతో సత్కరించారు. సెలక్షన్ కమిటీ వారు స్కూల్ యాజమాన్యానికి మరియు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వాన్ని విమర్శించే అర్హతనీకు లేదు

### టిడిపి జనరల్ సెక్రెటరీ బిజీవేముల రోసిరెడ్డి



కలసపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తెల్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ కడప రమణారెడ్డి కూటమి ప్రభుత్వం మీద దినపత్రికల్లో విమర్శిం చడం జరిగింది కూటమి ప్రభుత్వం మీద విమర్శిం చే అర్హత నీకు లేదని టిడిపి జనరల్ సెక్రెటరీ బిజీవేముల రోసి రెడ్డి గురువారం విలేకరులతో తెలిపారు. కూటమి గవర్న మెంట్‌లో చంద్రబాబునాయుడు నాయక త్వంలో రాష్ట్రంలో సూపర్ సిక్స్ కార్యక్రమాలలో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి బస్సు ప్రయాణం, దీపం పథకం, సంవత్సరంలోపే 16 వేలకు పైగా టీచర్ ఉద్యోగాల భర్తీ చేసినది మీకు కనబడలేదా? సూపర్ సిక్స్ లో లేకపోయినా కూడా ఆటో వాళ్లకి 15000 ఇచ్చిన ఘనత మీరు చూడలేదా? అలాగే గ్రామాలలో మినీ గోకులం షెడ్లు, సిసి రోడ్లు, మీకు కనపడలేదా అని ప్రశ్నిస్తున్నాం. అలాగే మీ నాయకుడు గడిచిన ఐదు సంవత్సరాలలో పంచాయితీకి ఏర్పాటు చేసిన నిధులు ఎంత? సంవత్సరం నుంచి మా నాయకుడు పంచాయతీకి ఏర్పాటు చేసిన నిధులు ఎంత? అలాగే మీరు ఎక్కడో బెంగళూరులో కూర్చొని మాట్లాడు తుంటే దయ్యాలువేదాలు వర్ణించినట్టు ఉంది. నీకు ఎలా కనబడుతుంది లే... పరిపాలన అనేది మన సొంత రాష్ట్రంలో ఉండి చూస్తే అభివృద్ధి ఎలా అనేది మీకు తెలుస్తుంది.ఎక్కడో కూర్చుని రాళ్లు విసరడం కాదు, ఇక్కడ జనావాసంలో తిరిగి చూస్తే మీకు అర్థమవుతుందని తెలియజేస్తున్నాం. అయినా నీవు స్థాయిని గుర్తుంచుకొని మాట్లాడాలని మండల టిడిపి జనరల్ సెక్రెటరీ బిజీ వేముల రోసి రెడ్డి పేర్కొన్నారు.

## అక్టోబర్ 13 నుంచి ఆర్ ఆర్ బీ ఎన్టీపిసి ఉచిత కోచింగ్



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రైల్వే ఉద్యోగాల కోసం అక్టోబర్ 13 తేదీ నుంచి ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్న ట్లు జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, జిల్లా యూత్ కన్వీనర్ హేమంత్ కుమార్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోస్ట ర్లను ఆవిష్కరించారు. ఉచిత కోచింగ్ స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లో గల జనవిజ్ఞాన వేదిక ఆఫీసు నందు 4 నెలలు ఉంటుందని, నిపుణులైన అధ్యాపక బృందంతో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత ఈ ఉచిత కోచింగ్ ని ఉపయోగించుకోవాలని, అభ్యర్థులు 9705333305 ఫోన్ కి కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జెవివి నాయకులు రాకేష్, జయసింహ, కోచింగ్ విద్యార్థులు హారిస్, మహేష్ తది తరులు పాల్గొన్నారు.